




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








హైదరాబాద్ సంపుటి:05 సంచిక :260 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 29 - మార్చి - 2026


## 5 కోట్ల ఆంధ్రుల కలల రాజధాని - అమరావతి చట్టబద్ధతకు శాసనసభ ఏకగ్రీవ ఆమోదం



**విభజన చట్టంలోని సెక్షన్ 5లోని సబ్‌సెక్షన్ 2లో 'ఎట్ అమరావతి' పదం చేర్చాలని తీర్మానం**

**అమరావతి చట్టబద్ధతకు అనుగుణంగా విభజన చట్టంలో సవరణ చేయాలని తీర్మానించిన సీఎం చంద్రబాబు**

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరే తీర్మానాన్ని శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు సరిగ్గా 11 గంటల 11 నిమిషాలకు స్వయంగా ప్రవేశపెట్టారు. అమరావతి చట్టబద్ధతకు అనుగుణంగా విభజన చట్టంలో సవరణ చేయాలని కేంద్రాన్ని కోరుతూ సీఎం తీర్మానం ప్రవేశపెట్టారు. విభజన చట్టంలోని సెక్షన్ 5లోని సబ్‌సెక్షన్ 2లో ' మిగతా..2లో

## మూసీ తీరంలో ఆధ్యాత్మిక శోభ.. రూ.700 కోట్లతో ఓంకారేశ్వర ఆలయం..శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి



**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఆయన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.**

**207 అడుగుల పొడవైన మహామండపం, దానిని ఆనుకుని ఓంకారేశ్వర మందిరం కొలువుదీరనుంది.**

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో మరో కీలక ముందడుగు పడింది. హైదరాబాద్ శివార్లలోని గండిపేట మండలం మంచిరేవుల వద్ద రూ.700 కోట్ల భారీ వ్యయంతో నిర్మించనున్న ఓంకారేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ శంకుస్థాపన చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఆయన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మూసీ తీరాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా మార్చే లక్ష్యంలో భాగంగా మిగతా..2లో

## కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై బండి సంజయ్ స్పందన




★ ప్రజాస్వామ్యంలో ఎవరికైనా పార్టీ పెట్టుకునే హక్కు ఉంటుందని...

★ కొత్త పార్టీ పెట్టాలనే కవిత ఆలోచనను తాము స్వాగతిస్తున్నామని తెలిపారు.

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించబోతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కవిత పార్టీపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా పార్టీ పెట్టుకునే హక్కు ఉంటుందని... అది వారి వ్యక్తిగత, రాజకీయ స్వేచ్ఛకు సంబంధించిందని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయాల్లో రాబోయే కొత్త సమీకరణాలకు ఇది సంకేతమని అన్నారు. కొత్త పార్టీ పెట్టాలనే కవిత ఆలోచనను తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఆయన విరుచుకుపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యానికి కేసీఆరే ప్రధాన కారణమని

# హరీశ్ రావు సోదరుడిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు

- హరీశ్ రావు తమ్ముడు మహేశ్వర్ రావు ఇసుక మాఫియా నడిపారని శాసనసభలో ఆరోపించారు.
- సిరిసిల్ల, నేరెళ్ల ఇసుక మాఫియాపై విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి అన్నారు.
- ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు.




హైదరాబాద్ : మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు సోదరుడిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు తమ్ముడు మహేశ్వర్ రావు ఇసుక మాఫియా నడిపారని శాసనసభలో ఆరోపించారు. అతడి అక్రమాల వల్లే కేటీఆర్ మైనింగ్ శాఖను తీసుకున్నారని అన్నారు. శాసనసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మైనింగ్, ఇసుక తవ్వకాలపై సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు. సిరిసిల్ల, నేరెళ్ల ఇసుక మాఫియాపై విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. మాజీ ఎంపీ సంతోష్ రావు, ఆయన తండ్రి రవీందర్ రావులపై విచారణ జరపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ నాయకుడు గంగుల కమలాకర్ అక్రమ గ్రానైట్ మైనింగ్, వద్దిరాజు రవిచంద్ర కంపెనీ అక్రమ మైనింగ్‌పై విచారణకు సిద్ధమని తెలిపారు. రాఘవ కన్‌స్ట్రక్షన్‌తో పాటు అన్నింటిపై మిగతా..2లో

## మంత్రి పొంగులేటి కన్‌స్ట్రక్షన్స్ సంస్థపై హరీశ్ రావు సంచలన ఆరోపణలు

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడి అరెస్టును ప్రస్తావిస్తూ హరీశ్ రావు ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు.**

**"అధికార పక్షానికి ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయమా?" అని మండిపడ్డారు.**

**"నేను చెప్పేవి అబద్ధాలైతే నన్ను ఉరి తీయండి లేదా ఎమ్మెల్యే పదవి నుంచి సస్పెండ్ చేయండి.**




హైదరాబాద్: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి చెందిన 'రాఘవ కన్‌స్ట్రక్షన్స్' శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా భారీ స్టోన్ క్రషర్‌ను నడుపుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అసెంబ్లీ సాక్షిగా ధ్వజమెత్తారు. సర్వే నంబర్ 62, 63లలో జరుగుతున్న ఈ అక్రమ మైనింగ్ వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతోందని ఆయన ఆరోపించారు. మైనింగ్ శాఖ నోటీసులు ఇచ్చినా, లేఖలు రాసినా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన నిలదీశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడి అరెస్టును ప్రస్తావిస్తూ హరీశ్ రావు ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. చిన్న తప్పు చేశారనే నెపంతో మహిపాల్ రెడ్డి తమ్ముడిని రాత్రికి రాత్రే అరెస్ట్ చేసి

## దీదీ చేసేవన్నీ 'విక్టిమ్ కార్డ్ ' రాజకీయాలు బంగాల్ నుంచి తొలగించండి




★ టీఎంసీ ప్రభుత్వంపై ఛార్జ్ షీట్ విడుదల చేసిన అమిత్ షా

★ మమతా బెనర్జీ బాధితురాలిగా నటిస్తున్నారంటూ ఎద్దేవా

ఢిల్లీ: బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. మమత ఎప్పుడూ బాధితురాలిగా (విక్టిమ్ కార్డు పొలిటిక్స్ ) నటిస్తుంటారని ఆరోపించిన ఆయన, దీదీ ఎత్తుగడలను బంగాల్ ప్రజలు ఇప్పుడు బాగా అర్థం చేసుకున్నారని అన్నారు. శనివారం అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వంపై ఛార్జిషీటు విడుదల

## తమిళనాడులో డీఎంకే 164, కాంగ్రెస్ 28 స్థానాల్లో పోటీ ఇతర మిత్రపక్షాలకు 42 సీట్లు కేటాయింపు

- 164 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన డీఎంకే-
- కాంగ్రెస్‌కు 28 స్థానాలు కేటాయింపు
- కొళత్తూరు నుంచి స్టాలిన్, చేపాక్-ట్రిప్లికేన్ నుంచి ఉదయనిధి స్టాలిన్ పోటీ
- బోడినాయకనూర్ నుంచి పోటీ చేయనున్న మాజీ సీఎం పన్నీర్‌సెల్వం



ఢిల్లీ : ఏప్రిల్ 23న జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు అధికార డీఎంకే 164 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు సీఎం స్టాలిన్ మరోసారి కొళత్తూరు నుంచే పోటీ చేయనున్నారు. ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ తిరిగి చేపాక్-ట్రిప్లికేన్ నుంచి బరిలో దిగుతున్నారు. అన్నాడీఎంకే నుంచి బహిష్కృతులై, ఇటీవల డీఎంకేలో చేరిన మాజీ సీఎం ఓ. పన్నీర్‌సెల్వంకు ఆయన సిట్టింగ్ స్థానమైన బోడినాయకనూర్ నుంచే డీఎంకే టికెట్ ఖరారు చేసింది.

### సీట్ల పంపకం జరిగిందిలా!

సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్‌కు నాయకత్వం వహిస్తున్న ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే), మిత్రపక్షాలైన కాంగ్రెస్, వామపక్షాలు , వీసీకే, డీఎండీకే, తదితర పార్టీలతో సీట్ల పంపకాలను పూర్తి చేసింది. ప్రధాన మిత్రపక్షమైన కాంగ్రెస్‌కు మిగతా..2లో

## మోదీ- ట్రంప్ ఫోన్‌కాల్ లో మస్క్ ఉన్నారా క్లారిటీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం

- మోదీట్రంప్ మధ్య జరిగిన కాల్‌లో మూడో వ్యక్తి లేరని స్పష్టం
- మస్క్ పాల్గొన్నట్లు వచ్చిన వార్తలను ఖండించిన కేంద్రం



ఢిల్లీ : పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఇటీవల జరిగిన ఫోన్ సంభాషణపై కేంద్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. ఈ సంభాషణలో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా పాల్గొన్నారన్న వార్తలను భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. మార్చి 24న జరిగిన ఈ ఫోన్ కాల్‌లో కేవలం మోదీ, ట్రంప్ మాత్రమే పాల్గొన్నారని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. "ఈ వార్త మా దృష్టికి వచ్చింది. ఆ రోజు జరిగిన ఫోన్ సంభాషణలో ఈ ఇద్దరు నేతలే ఉన్నారు. పశ్చిమాసియా పరిస్థితులపై అభిప్రాయాలు పంచుకోవడానికి అది ఒక అవకాశం మాత్రమే" అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. ఇటీవల ఓ అంతర్జాతీయ మీడియా ప్రచురించిన కథనం ప్రకారం, మస్క్ ఆ కాల్‌లో పాల్గొన్నారని, మిగతా..2లో

## పొరపాటున ఏ తుగ్లక్ వచ్చినా అమరావతిని మార్చలేరు




★ రాజధాని అమరావతి వల్ల ఎంతోమంది జీవితాలు మారాయి

★ కియా పరిశ్రమ వచ్చాక అనంతపురం ఐదో స్థానంలోకి వచ్చింది

★ హార్టికల్చర్ ద్వారా రాయలసీమ అభివృద్ధి

# ఇకపై రాజధాని అమరావతికి ఇబ్బందులు ఉండవు

- రాజధాని అమరావతికి ఇకపై ఎలాంటి ఇబ్బందులు ఉండవని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.
- తెలుగువారిని గతంలో 'మదరాసీలు' అని పిలిచేవారని..
- టీడీపీ ఆవిర్భావం తర్వాత మదరాసీ అనే ముద్ర పోయిందని తెలిపారు.



అమరావతి, మార్చి 28: ప్రజా రాజధాని అమరావతి అని.. తీర్మానం ఆమోదం తర్వాత కేంద్రానికి పంపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఏపీ అసెంబ్లీలో రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానంపై చర్చలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇకపై రాజధాని అమరావతికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. శాతవాహనులు అమరావతి నుంచే పాలన సాగించారని గుర్తుచేశారు. ఆ కాలం నాటి అమరావతి విశేషాలను బ్రిటిష్ మ్యూజియంలో భద్రపరిచారని ముఖ్యమంత్రి తెలిపారు. తెలుగువారిని గతంలో 'మదరాసీలు' అని పిలిచేవారని.. మిగతా..2లో

## వైఎస్సార్సీపీ మళ్లీ రాదు వచ్చినా ఏం చేయలేదు

- రాష్ట్రాన్ని విభజించేటప్పుడు కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదు
- ఇప్పటికీ రాజధాని, సరైన హైకోర్టు లేదని తలుచుకుంటే బాధేస్తోంది
- అమరావతి తీర్మానంపై అసెంబ్లీలో మాట్లాడిన పవన్ కల్యాణ్



అమరావతి : భారతదేశ భౌగోళిక స్వరూపాన్ని మార్చిన తెలుగువారికి ఇప్పుడు శాశ్వత రాజధాని రూపం లేకపోవటం బాధాకరమని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అమరావతి తీర్మానంపై మాట్లాడిన పవన్ కల్యాణ్, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం నుంచి అమరావతికి జగన్ చేసిన అన్యాయం వరకూ వివరించారు. ప్రభుత్వం మారిన తర్వాత అమరావతిపై కక్ష గట్టిన జగన్ మహిళల్ని రోడ్లపైకి ఈడ్చారని ఆరోపించారు. మహిళలకు మద్దతుగా అమరావతి వెళ్తే ముళ్ల కంచెలు వేసి అడ్డుకున్నారని తెలిపారు. అప్పట్లో అమరావతి చాలా ఆందోళనగా ఉండేదని గుర్తు చేశారు. చట్టసభలోని సభ్యులకే రక్షణ లేకపోతే బయటి ప్రజల పరిస్థితి గురించి ఏం చెబుతామని పవన్ ఆరోపించారు. జగన్ చేసిన అన్యాయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. అమరావతి ఏపీకి ఏకైక రాజధానిగా ఉంటుందని చెప్పామని, ప్రజలు అర్థం చేసుకుని కూటమిని గెలిపించారని, ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకునే క్రమంలో అడుగు పడిందని తెలిపారు. చట్టసభలో ఇచ్చేది కేవలం హామీ కాదని, చిత్తశుద్ధితో అమలు చేయాల్సి ఒదేనని స్పష్టం చేశారు. మిగతా..2లో

విజేత



మొదటి పేజి తరువాయి

## 5 కోట్ల ఆంధ్రుల కలల రాజధాని - అమరావతి
# చట్టబద్ధతకు శాసనసభ ఏకగ్రీవ ఆమోదం

ఎట్ అమరావతి (అమరావతిలో)' అన్న పదాన్ని చేర్చాలని తీర్మానించారు. సెక్షన్ 5కి సంబంధించి విభజన చట్టంలో ఇచ్చిన వివరణలో 'ఏపీ సీఆర్‌డీఏ చట్టం-2014 ప్రకారం నోటిఫై చేసిన కేపిటల్ సిటీ ప్రాంతాలతో సహా అమరావతి' అని చేర్చాలని ముఖ్యమంత్రి తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం ఈ తీర్మానంపై పలువురు సభ్యులు మాట్లాడారు. అనంతరం చంద్రబాబు సమాధానం చెప్పారు. రాజధాని అమరావతిపై చరిత్రాత్మక తీర్మానికి అసెంబ్లీ జైకొట్టింది. 5 కోట్ల ఆంధ్రుల కలల రాజధాని అమరావతే అంటూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. కేంద్ర కేబినెట్ సమ్మతి తర్వాత ఈ తీర్మానం పార్లమెంట్ ముందుకు వెళుతుంది. అక్కడ ఆమోదం పొందాక ప్రభుత్వ రికార్డుల్లోకి ఎక్కుతుంది. మూడు ముక్కలాట లాంటి వైఎస్సార్సీపీ వికృత క్రీడకు తావు లేకుండా రాజధాని మార్చాలన్న ఆలోచన చేయడానికి కూడా వీల్లేకుండా అమరావతికి చట్టభద్రత వస్తుంది. నవ్యాంధ్ర శాశ్వత రాజధానిగా అమరావతి చిరస్థాయిగా నిలిచిపోతుంది. కేంద్రానికి తీర్మానం: అమరావతికి చట్టబద్దత కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏకగ్రీవంగా అమోదించింది. తీర్మానం ఆమోదం అనంతరం శాసనసభను స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిరవధికంగా వాయిదా వేశారు. సభ వాయిదా పడగానే చారిత్రాత్మక తీర్మానాన్ని రాష్ట్ర శాసనసభ కేంద్రానికి పంపించింది. తీర్మానాన్ని కేంద్ర హోంమంత్రి, లోక్ సభ స్పీకర్, రాజ్యసభ ఛైర్మన్ లకు శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెంటనే పంపించారు. తీర్మానం ప్రతులను హోం శాఖ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అసెంబ్లీ సెక్రెటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్ పంపించారు. ఇక ఇబ్బందే ఉండదు: ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్దత కల్పిస్తే ఇక ఇబ్బంది ఉండదనే తీర్మానించామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. రాజధానులు కోల్పోవటం విమర్శలు, వివక్షత, అవమానాలు తెలుగువాళ్లం దశాబ్దాలుగా భరిస్తూనే వచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం ఏది చేసుకోవాలో తెలీని గందరగోళంలో ఉన్నామని వ్యాఖ్యానించారు. విభజన సమయంలో సమన్యాయం చేయాలని తాను కోరితే, ఇప్పుటి వైఎస్సార్సీపీ నాయకుడు నాడు పార్లమెంటులో ఉండి కెమెరాలు నుంచి తప్పించుకు తిరిగాడని దుయ్యబట్టారు. అభివృద్ధి వికేంద్రీకరణ నినాదంతో అమరావతిని రాజధానిగా ప్రకటించామని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతి, హైదరాబాద్ లు దేశంలో ఒకటి రెండు స్థానాల్లో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని తేల్చిచెప్పారు. ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్దత కల్పిస్తే ఇక ఇబ్బంది ఉండదనే ఈ తీర్మానించామని వెల్లడించారు.

## దీదీ చేసేవన్నీ 'విక్టిమ్ కార్డ్ ' రాజకీయాలు
# బంగాల్ నుంచి వీజని తొలగించండి

చేస్తూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "మమత బెనర్జీ ఎప్పుడూ బాధితురాలిగా నటిస్తూ రాజకీయాలు చేస్తుంటారు. కొన్ని సార్లు ఆమె కాలు విరగ్గొట్టుకుంటారు. మరికొన్ని సార్లు తలకు కట్టుకుంటారు. కొన్ని సార్లు అనారోగ్యానికి గురవుతారు. ఆపై మళ్లీ ఎన్నికల సంఘం ముందు నిలబడి ఆ సంస్థను దూషిస్తూ నిస్సహాయతను ప్రదర్శిస్తుంటారు. కానీ ఇప్పుడు ఈ విక్టిమ్ కార్డు రాజకీయాలను బంగాల్ ప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారు. అదే విషయాన్ని ఆమెకు చెప్పడానికి నేను ఇక్కడకు వచ్చాను. "

– అమిత్ షా, కేంద్ర హోంమంత్రి

దేశంలో మరెక్కడా ఇలాంటి పరిస్థితి కనిపించలేదు. దీనికి కారణం ఏమిటో బంగాల్ ప్రజలకు మమతా బెనర్జీ సమాధానం చెప్పాలి. ఆమె ఎస్ ఐఆర్ పై ఆరోపణలు చేస్తున్నారు. అయితే ఈ రోజు నేను బంగాల్ ప్రజలను అడుగుతున్నాను. దేశంలోకి చొరబడినవారు బంగాల్ భవిష్యత్ ను నిర్ణయించేందుకు మనం అనుమతించాలా? నేను ఒక విషయం స్పష్టం చేయాలని అనుకుంటున్నా, ఓటర్ల జాబితా నుంచే కాదు, దేశం నుంచి కూడా చొరబాటుదారులను వెళ్లగొట్టడమే బీజేపీ పార్టీ అజెండా" అని అమిత్ షా తేల్చిచెప్పారు. బంగాల్ లో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే! లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుంది. అంతేకాదు 45 రోజుల్లోగా సరిహద్దు వెంబడి కంచె వేయడానికి అవసరమైన భూమిని రాష్ట్ర బీజేపీ సర్కార్, కేంద్ర ప్రభుత్వానికి అందిస్తుంది. మేము కచ్చితంగా అక్రమ చొరబాట్లను అరికడతాం' అని అమిత్ షా పేర్కొన్నారు.ఇక ఇతర వర్గాలేవీ మిగిలి లేవా? ఓబీసీ హోదాను ఇకపై మతం ఆధారంగా నిర్ణయించాలా? అని ఆయన ప్రశ్నించారు. అంతేకాదు ఈ పరిస్థితి ఎక్కువ కాలం కొనసాగదని పేర్కొన్నారు.

నిరుద్యోగులకు వయోపరిమితి పెంపు

బీజేపీ అధికారంలోకి రాగానే, రిక్రూట్ మెంట్ కుంభకోణాల వల్ల ఏజ్ లిమిట్ దాటిపోయిన యువతకు 5 ఏళ్లపాటు వయోపరిమితి సడలింపు ఇస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వ హయాం పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపడతామన్నారు. ముఖ్యంగా యువతకు ఎస్ఎస్ సీ నియామకాల్లో అవకాశం కల్పిస్తామని అన్నారు.

### టీఎంసీని ఓడించాలి!

బంగాల్ ప్రతిపక్ష నేత సువేందు అధికారి, బీజేపీ రాష్ట్ర అధ్యకుడు సమీక్ భట్టాచార్యతో కలిసి, అమిత్ షా కోల్ కతాలో టీఎంపీ ప్రభుత్వంపై శనివారం ఛార్జిషీటు విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో బంగాల్ ప్రజలు భయం, విశ్వాసాల్లో ఏదో ఒకదానిని ఎంచుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. టీఎంసీ అధికారంలోకి రావడానికి అబద్ధాలు, భయం, హింస మూలాధారాలుగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. దానికి వ్యతిరేకంగా బీజేపీ 2011 నుంచి పోరాడుతోందని అన్నారు. బంగాల్ నుంచి టీఎంసీని తొలగించాలని ప్రజలను ఆయన కోరారు. ఈసారి రాష్ట్రంలో బీజేపీనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## హరీశ్ రావు సోదరుడిపై
# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు

సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. విచారణలో నిజానిజాలు నిగ్గుతేల్చి శాసనసభలో నివేదికను పెడతామని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ నాయకులు ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. వద్దిరాజు రవిచంద్ర వంటి వారిని బీఆర్ఎస్ నాయకులు బెదిరించి తమకు అనుకూలంగా మార్చుకున్నారని ఆరోపించారు.

## మంత్రి పొంగులేటి కన్‌స్ట్రక్షన్స్ సంస్థపై
# హరీశ్ రావు సంచలన ఆరోపణలు

నెల రోజులు జైల్లో పెట్టారని, మరి అంతకంటే పెద్ద అక్రమాలకు పాల్పడుతున్న మంత్రి సంస్థపై చర్యలు ఎందుకు లేవని ప్రశ్నించారు. "అధికార పక్షానికి ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయమా?" అని మండిపడ్డారు. తన ట్వీట్లపై మంత్రి పొంగులేటి 'మొరిగే కుక్కలు' అంటూ చేసిన వ్యాఖ్యలను హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. అక్కడ కాంగ్రెస్ జెండాలు ఉన్న ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, అది కచ్చితంగా పొంగులేటి సంస్థేనని స్పష్టం చేశారు. ఆయన మంత్రి పదవిలో ఉంటే విచారణ నిష్పక్షపాతంగా జరగదని, అందుకే వెంటనే రాజీనామా చేసి విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రభుత్వానికి ఒక అల్టిమేటం జారీ చేశారు. "నేను చెప్పేవి అబద్ధాలైతే నన్ను ఉరి తీయండి లేదా ఎమ్మెల్యే పదవి నుంచి సస్పెండ్ చేయండి. ఒకవేళ నేను చెప్పేవి నిజాలైతే మాత్రం వెంటనే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి" అని సంచలన ప్రకటన చేశారు. ఈ సవాల్‌తో అసెంబ్లీలో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది.

## కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై బండి సంజయ్ స్పందన

బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. "కాళేశ్వరానికి కేసీఆర్ అతిపెద్ద ఇంజనీర్. టోపీ పెట్టుకుని మరీ ఆయనే దీనిని డిజైన్ చేశారు" అంటూ ఎద్దేవా చేశారు. ఆయన తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్లే ప్రాజెక్టు కుంగిపోయిందని, వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని మండిపడ్డారు. ఈ పాపమంతా గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉందని బండి సంజయ్ మండిపడ్డారు. ప్రధాని మోదీపై విమర్శలు చేసే క్రమంలో రేవంత్ స్థాయి దిగజారి మాట్లాడుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోవడంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

## మూసీ తీరంలో ఆధ్యాత్మిక శోభ.. రూ.700 కోట్లతో
## ఓంకారేశ్వర ఆలయం..శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి

8 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆలయాన్ని నిర్మించనున్నారు. శృంగేరి శారదాపీఠం జగద్గురువుల సూచనల మేరకు ఈ ఆలయ డిజైన్‌ను ఖరారు చేశారు. ఆలయ ప్రవేశంలో 100 అడుగుల ఎత్తైన రాజగోపురం, సాంస్కృతిక కార్యక్రమాల కోసం ప్రత్యేక మండపాలు నిర్మిస్తారు. 207 అడుగుల పొడవైన మహామండపం, దానిని ఆనుకుని ఓంకారేశ్వర మందిరం కొలువుదీరనుంది. యాదగిరిగుట్ట తర్వాత రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద గర్భాలయంగా ఇది నిలవనుంది. రామప్ప, యాదగిరిగుట్ట నిర్మాణాల్లో వాడిన నాణ్యమైన కృష్ణశిలతోనే ఈ ఆలయాన్ని కూడా నిర్మించనుండటం విశేషం. ఈ ప్రాజెక్టులో భాగంగా మూసీ నది మధ్యలో 100 అడుగుల భారీ శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. నదిపై చెక్‌డ్యామ్ నిర్మించి బోటింగ్ వంటి పర్యాటక సౌకర్యాలను కల్పించనున్నారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం 2,000 వాహనాలకు సరిపడా పార్కింగ్ వసతి, ఔటర్ రింగ్ రోడ్డు నుంచి నేరుగా కనెక్టివిటీ కల్పిస్తారు. సమీపంలోని శతాబ్దాల చరిత్ర కలిగిన వీరభద్రస్వామి ఆలయం ఉన్న గుట్టపైకి వెళ్లేందుకు అత్యాధునిక తీగల వంతెనను నిర్మించనున్నారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే 1400 ఏళ్ల నాటి చాళుక్యుల కాలం నాటి మచిలేశ్వర ఆలయం, 800 ఏళ్ల నాటి కాకతీయుల వీరభద్రస్వామి ఆలయం ఉన్నాయి. చేప ఆకారంలో శివలింగం ఉండటంతో ఈ ఆలయానికి మచిలేశ్వరుడు అనే పేరు వచ్చింది. ఇప్పుడు నిర్మించబోయే అధునాతన ఓంకారేశ్వర ఆలయంతో ఈ ప్రాంతం ప్రాచీన, ఆధునికతల సంగమంగా మారి 'చిన్న శ్రీశైలం'గా ప్రసిద్ధి చెందుతుందని ప్రభుత్వం, భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఇకపై రాజధాని అమరావతికి ఇబ్బందులు ఉండవు

మొదటి పేజి తరువాయి

టీడీపీ ఆవిర్భావం తర్వాత మదరాసీ అనే ముద్ర పోయిందని చంద్రబాబు గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో ఫ్రంట్ ఏర్పాటు చేసిన పార్టీ టీడీపీ అని ఆయన పేర్కొన్నారు. విభజన సమయంలో సమన్యాయం కోసం తాము కోరినట్లు చంద్రబాబు చెప్పారు. ఆనాడు పార్లమెంట్‌లో జగన్ కనిపించకుండా దాక్కున్నారని విమర్శించారు. విభజన తర్వాత ఏపీలో కార్యాలయాలు లేవని, బస్సులో ఉండి పరిపాలన చేశామని ఆయన వెల్లడించారు. అమరావతిలో అసెంబ్లీ, సచివాలయ భవనాలను కేవలం 9 నెలల్లోనే పూర్తి చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

### అదే నా సంకల్పం...

సింగపూర్ సహకారంతో ఆ స్థాయిలో రాజధాని నిర్మాణం కోసం ప్రణాళికలు ఇవ్వాలని కోరామని సీఎం తెలిపారు. 'ముందు దేశం బాగుండాలి.. అలా ఉండాలంటే మన జాతి బాగుండాలి. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలి' అని అన్నారు. తెలుగు వాళ్లకు చెందిన



హైదరాబాద్, అమరావతి తొలి రెండు స్థానాల్లో ఉండాలన్నదే తన సంకల్పమని స్పష్టం చేశారు. విజయవాడ- గుంటూరు మధ్య రాజధాని పెట్టాలని 46 శాతం మంది కోరుకున్నట్టు శివరామకృష్ణన్ కమిటీ స్పష్టంగా చెప్పిందన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తూ వివిధ జాతీయ స్థాయి సంస్థలను రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేశామని సీఎం తెలిపారు.

### ఆ రైతులకు శిరస్సు వంచి పాదాభివందనం..

ప్రతిపక్షంలో ఉన్న వ్యక్తి రాజధాని అమరావతికి బేషరతుగా మద్దతు ఇస్తామని చెప్పారని.. కానీ రోజుకో మాట మార్చేసి ఊసరవెల్లి రాజకీయాలు చేశారని సీఎం విమర్శించారు. టెక్నాలజీ అందుబాటులో ఉన్న రోజుల్లోనూ రాజకీయ విన్యాసాలు చేశారన్నారు. వంద ఎకరాలు తీసుకుని భవనాలు కట్టేసి రాజధాని అని చెప్పేయవచ్చని.. కానీ రాష్ట్రానికి ఆర్థిక వనరులు సమకూరేలా ఓ ప్రాంతం ఉండాలని ఆలోచించినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలోని రైతులను సంప్రదించగా 58 రోజుల్లో 34 వేల ఎకరాలను రాజధాని కోసం ఇచ్చేశారన్నారు. రాజధానికి, రాష్ట్రానికి భూములు ఇచ్చిన రైతులకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని సీఎం తెలిపారు. రాజధాని పట్ల కుట్రలు చేసిన కొందరు వక్తులు తోటలకు నిప్పు పెట్టారని మండిపడ్డారు. ప్రపంచ బ్యాంకుకు ఈమెయిళ్లు పెట్టారని ఫైర్ అయ్యారు. కానీ పవిత్రమైన మట్టి, నీరుతో ఈ ప్రాంతాన్ని పునీతం చేశామని... అందుకే ఇది శాశ్వతంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# వైఎస్సార్సీపీ మళ్లీ రాదు - వచ్చినా ఏం చేయలేదు

మొదటి పేజి తరువాయి

ఒకటే నేల, ఒకటే రాష్ట్రం, ఒకటే జాతి : భూమి ఇచ్చిన చిన్న రైతులతో పాటు మిత్తల్ వంటి పారిశ్రామికవేత్తలు కూడా స్థిరత్వం అడుగుతున్నారని, మనం ఐక్యంగా ఉంటేనే ప్రభుత్వం సుస్థిరంగా ఉంటుందని పవన్ కల్యాణ్ గట్టిగా చెప్పారు. మనం ప్రాంతీయ భావనలు పక్కన పెట్టి ఆంధ్రా అని చెప్పుకుందామని, ఒకటే నేల, ఒకటే రాష్ట్రం, ఒకటే జాతి అని బలంగా చెప్పాలని పిలుపునిచ్చారు. ఇక్కడ ఎవరికి డబ్బులు ముఖ్యం కాదని, ఎవరి ఆదాయమార్గాలు వారికున్నాయని చెప్పారు. నేరమయ రాజకీయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని, అప్పుడే ఏపీకి పెట్టుబడులు బలంగా వస్తాయని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిని స్వయంగా చూశామని, చంద్రబాబుని అప్పుడు కొందరు విమర్శించినా ఇప్పుటి తరం ఆనాటి పనుల ఫలితాన్ని అనుభవిస్తోందని వివరించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ గతంలో ఉండేవని సైబరాబాద్ మాత్రం చంద్రబాబు సృష్టించిన నగరమని కొనియాడారు. ఇలాంటి నమ్మకంతోనే అమరావతి శాశ్వత రాజధాని అన్న తీర్మానానికి సంపూర్ణ మద్దతిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదు : "పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితం వల్ల ఆంధ్రరాష్ట్రం ఏర్పాటైంది. రాష్ట్రం ఏర్పడి ఇన్నేళ్లయినా ఇప్పటికీ రాజధాని కోసం కొట్టుకుంటున్నాం. ఇప్పటికీ రాజధాని, సరైన హైకోర్టు లేదని తలుచుకుంటే బాధేస్తోంది. రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. తెలంగాణ వేరు, ఆంధ్ర వేరు అనే భావన లేదు తెలుగునేల అనే భావన ఉండేది. రాష్ట్రాన్ని విభజించేటప్పుడు కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదు. రాష్ట్రం ఏర్పడే నాటికి సరైన కార్యాలయాలు లేవు. చంద్రబాబు బలమైన ఆశావాది కాబట్టి, కార్యాలయాలు లేకపోయినా పనిచేశారు. టెంట్ వేసుకొని అయినా పని చేద్దామని చంద్రబాబు ఆశించారు. ఏపీపై ఉన్న గౌరవం వల్లే 2014లో చంద్రబాబుకు మద్దతు ఇచ్చాను. చంద్రబాబు లాంటి వ్యక్తి చేతిలో ఏపీ ఉంటే బాగుంటుందని మద్దతు ఇచ్చాను. రాజధాని కోసం మెజార్టీ రైతులు ఇష్టపూర్వకంగానే భూములు ఇచ్చారు. ఎలాంటి గొడవలు లేకుండా 33 వేల ఎకరాలు రాజధాని కోసం సేకరించారు. 2019లో ప్రభుత్వం మారాక అమరావతిపై కక్ష కట్టారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులను వైఎస్సార్సీపీ హయాంలో హింసించారు" అని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. "వైఎస్సార్సీపీ హయాంలో మూడు రాజధానుల ప్రతిపాదన చేశారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని సమస్యను పరిష్కరించకపోగా, కఠినం చేశారు. వైఎస్సార్సీపీ మళ్లీ వస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. వైఎస్సార్సీపీ మళ్లీ రాదు, వచ్చినా ఏం చేయలేదు. అమరావతి రైతుల కోసం మనందరం ఒకే మాటపై కట్టుబడి ఉండాలి. అమరావతిపై జనసేన ఎప్పుడూ మాట మార్చదు, దీనికి కట్టుబడి ఉన్నాం. భాషాప్రయుక్త రాష్ట్రాలకు నాంది పలికిన రాష్ట్రమే రాజధాని లేకుండా తయారైంది. ప్రాంతీయ విద్వేషాలు ఎందుకు, మనమంతా ఆంధ్రులం.

# పొరపాటున ఏ తుగ్లక్ వచ్చినా అమరావతిని మార్చలేరు

మొదటి పేజి తరువాయి

అమరావతి : భవిష్యత్తులో ఏ తుగ్లక్ లాంటి వ్యక్తి వచ్చినా రాజధానిగా అమరావతిని మార్చలేని విధంగా రక్షణ కల్పిస్తున్నామని మంత్రి లోకేశ్ అన్నారు. అమరావతి ఏకైక రాజధానిగా అన్ని జిల్లాల సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ పునరుద్ఘాటించారు. అమరావతిపై నేటి తీర్మానం ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు శాస్వత పునాది వేసి, వారి ఆశలకు రెక్కలు తొడుగుతోందని తెలిపారు. చరిత్రలో నిలిచిపోయే సమావేశం అంటూ జై అమరావతి అని సభలో లోకేశ్ నినదించారు. జెన్‌జీ తరం గుర్తించుకోవాలి: ఏపీకి, అమరావతికి జగన్ అనుకూలమో వ్యతిరేకమో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వాలు కొనసాగుతూ, అభివృద్ధిని కూడా కొనసాగిస్తాయని కానీ వైఎస్సార్సీపీ మాత్రం రాష్ట్రాన్ని తీవ్రంగా విధ్వంసం చేసిందన్నారు. ఈ విషయాన్ని ప్రజలు, ముఖ్యంగా జెన్‌జీ తరం గుర్తించుకోవాలని సూచించారు. జగన్ ఉంటే ఏపీకి రామని పెట్టుబడిదారులు చెబుతున్న విషయాన్నీ యువత గమనించాలన్నారు. రాజధానిగా అమరాతిని అభివృద్ధి చేయడంతో పాటు అన్ని జిల్లాలను సమాన దృష్టితో ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. మళ్లీ జగన్ మాయలో పడవద్దని ప్రజలకు సూచించారు. రాజధాని అమరావతి వల్ల ఎంతోమంది జీవితాలు మారాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. రాజధాని భూముల ధరలు పెరిగాయన్నారు. ప్రపంచమే ఆశ్చర్యపోయేలా రాజధాని నిర్మించాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారని తెలిపారు. రాజధానిగా అమరావతికి చట్టబద్దత కల్పించాలని కేంద్రాన్ని కోరే తీర్మానంపై చర్చ సందర్భంగా లోకేశ్ మాట్లాడారు. అభివృద్ధిలో ఒకప్పుడు అనంతపురం చివరి స్థానంలో ఉండేదని, కియా పరిశ్రమ వచ్చాక, అనంతపురం 5వ స్థానంలోకి వచ్చిందని గుర్తు చేశారు. రాజధానిపై ప్లేటు ఫిరాయించి: హార్టికల్చర్ ద్వారా సీఎం చంద్రబాబు రాయలసీమను అభివృద్ధి చేశారని, ఉత్తరాంధ్రకు అనేక పరిశ్రమలను తీసుకొచ్చారని మంత్రి లోకేశ్ అన్నారు. ఎన్నికలకు ముందు రాజధానిగా అమరావతి ఉంటుందని జగన్ ప్రకటించారు. అయితే ఎన్నికల్లో 151 సీట్లు గెలిచిన తర్వాత, రాజధానిపై ప్లేటు ఫిరాయించారన్నారు. మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడారని మంత్రి లోకేశ్ జగన్ పై మండిపడ్డారు. మూడు రాజధానుల బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపినందుకు మమ్మల్ని దూషించారని, ఉత్తరాంధ్రకు జగన్ ఏమైనా చేశారా? అని లోకేశ్ ప్రశ్నించారు. జగన్ ఉండేందుకు ఒక ప్యాలెస్ కట్టుకున్నారని, అమరావతి రైతులకు అబద్ధం చెప్పినందుకు జగన్ క్షమాపణ చెప్పాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. "అమరావతి కోసం రైతులు పోరాడారు. ఎప్పుడూ గడప దాటని మహిళలు కూడా పోరాడారు. రాజధానిలో తిరగాలంటే జగన్ పరదాలు కట్టుకుని తిరిగేవారు. తప్పు చేశానని జగన్ కు తెలుసు కాబట్టే, పరదాల చాటున తిరిగారు. ఆందోళన చేస్తున్న మహిళలను జుట్టుపట్టుకొని లాగారు. ఒకే రాష్ట్రం – ఒకే రాజధాని అభివృద్ధి వికేంద్రీకరణే మా విధానం. రైతుల పోరాటాలను కవరేజ్ చేస్తున్న ఈటీవీ విలేఖరి పై రేప్ కేసు పెట్టారు. అమరావతి రైతులకు అండగా నిలబడిన మమ్మల్ని దూషించారు. వైఎస్సార్సీపీ హయాంలో చంద్రబాబు పై దాడి చేసేందుకు కూడా యత్నించారు"

# మోదీ- ట్రంప్ ఫోన్‌కాల్ లో మస్క్ ఉన్నారా క్లారిటీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

ఇది యుద్ధ పరిస్థితుల్లో ఇద్దరు దేశాధినేతల మధ్య జరుగుతున్న కీలక సంభాషణలో ఒక ప్రైవేట్ వ్యక్తి పాల్గొనడం అరుదైన విషయం అని పేర్కొంది. అయితే ఈ వార్తలపై అధికారిక ప్రకటనల్లో ఎక్కడా మస్క్ ప్రస్తావన లేకపోవడం సందేహాలకు తావిచ్చింది.

సముద్ర మార్గాల భద్రత వంటి అంశాలపై చర్చ!

ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం అధికారికంగా స్పందిస్తూ ఆ కథనాలను తోసిపుచ్చింది. మరోవైపు అమెరికా వైట్ హౌస్ కూడా ఈ విషయంపై స్పష్టంగా స్పందించకుండా, మోదీ ట్రంప్ మధ్య సంభాషణ ఉపయోగకరంగా జరిగిందని మాత్రమే పేర్కొంది. మోదీ- ట్రంప్ ఫోన్ కాల్ ప్రధానంగా పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలపై జరిగింది. ముఖ్యంగా ఇరాన్- ఇజ్రాయెల్- అమెరికా మధ్య జరుగుతున్న ఘర్షణలు, సముద్ర మార్గాల భద్రత వంటి అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. ముఖ్యంగా ప్రపంచానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి పరిస్థితి పై ఇద్దరు నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. హర్మూజ్ జలసంధి ప్రపంచ ఇంధన సరఫరాలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ మార్గం ద్వారా భారీగా చమురు, వాయువు రవాణా జరుగుతుంది. ప్రస్తుతం ఇరాన్ నియంత్రణ, యుద్ధ ప్రభావం కారణంగా ఈ మార్గంలో అంతరాయం ఏర్పడటంతో గ్లోబల్ మార్కెట్లపై ప్రభావం పడుతోంది. ఇంధన ధరలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, హర్మూజ్ జలసంధి ఎప్పటికప్పుడు తెరిచి ఉండాలని, అది భద్రంగా, అందుబాటులో ఉండటం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అత్యంత అవసరమని మోదీ తన అభిప్రాయం వెల్లడించారు.

ఇరాన్‌తో చర్చలు జరగవచ్చు!

ఫోన్ కాల్ అనంతరం మోదీ ఎక్స్ లో చేసిన పోస్టులో కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించారు. "పశ్చిమాసియా పరిస్థితులపై ట్రంప్‌తో మాట్లాడాను. ఉద్రిక్తతలు తగ్గి శాంతి నెలకొనాలని భారత్ కోరుకుంటోంది. హర్మూజ్ జలసంధి భద్రత ప్రపంచానికి కీలకం" అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, అమెరికా తరఫున ఇరాన్‌తో చర్చలు జరగవచ్చని సంకేతాలు వెలువడుతున్నాయి. ట్రంప్ ప్రత్యేక దౌత్య ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్ మాట్లాడుతూ, ఇరాన్ ఈ వారం చర్చలకు ముందుకు రావచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా ప్రతిపాదించిన శాంతి ప్రణాళికకు ఇరాన్ స్పందిస్తే సమస్యలు పరిష్కారం కావచ్చని తెలిపారు. అయితే మరోవైపు యుద్ధ వాతావరణం మాత్రం ఇంకా ఉద్రిక్తంగానే ఉంది. ఇరాన్ అణు కేంద్రాలపై దాడులు, గల్ఫ్ ప్రాంతాల్లో క్షిపణి దాడులు పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తున్నాయి. అమెరికా సైనిక స్థావరాలు, ఇంధన కేంద్రాలు లక్ష్యంగా మారే ప్రమాదం ఉందని ఇరాన్ హెచ్చరిస్తోంది. ఈ పరిణామాల మధ్య మోదీ ట్రంప్ ఫోన్ కాల్ ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే అందులో మస్క్ పాల్గొన్నారన్న వార్తలపై స్పష్టత రావడంతో ఊహాగానాలకు చెక్ పడింది. మొత్తానికి, పశ్చిమాసియా సంక్షోభం, ఇంధన భద్రత, అంతర్జాతీయ శాంతి వంటి కీలక అంశాలపై భారత్ తన స్థానం స్పష్టంగా వెల్లడించగా, మస్క్ వివాదం మాత్రం తాత్కాలిక చర్చగా ముగిసింది.

## తమిళనాడులో డీఎంకే 164, కాంగ్రెస్ 28 స్థానాల్లో పోటీ- ఇతర మిత్రపక్షాలకు 42 సీట్లు కేటాయింపు

మొదటి పేజి తరువాయి

28 స్థానాలు కేటాయించారు. ప్రేమలత విజయకాంత్ నేతృత్వంలోని దేశీయ ముర్పోక్కు ద్రవిడ కజగం (డీఎండీకే) పార్టీకి 10 స్థానాలు దక్కాయి. విదుతలై చిరుతైగళ్ కచ్చి (వీసీకే) పార్టీకి 8 స్థానాలు కేటాయించగా, సీపీఎం, సీపీఐ చెరో 5 స్థానాల్లో పోటీ చేయనున్నాయి. వైకో నేతృత్వంలోని మరుమలర్చి ద్రవిడ మున్నేట్ర కజగం (ఎండీఎంకే) పార్టీకి మధురై సౌత్ సహా 4 స్థానాలు ఇచ్చారు. కాగా మిత్రపక్షాలకు చెందిన మరో 11 మంది అభ్యర్థులకు కూడా సీట్లు కేటాయించారు. అయితే వీరు డీఎంకే పార్టీ గుర్తు అయిన 'ఉదయించే సూర్యుడు'పైనే బరిలోకి దిగుతున్నారు.

ఎందుకింత జాప్యం?

తమ కూటమి సీట్ల పంపకం విషయంలో జరిగిన జాప్యంపై డీఎంకే అధినేత, సీఎం స్టాలిన్ స్పందించారు. కూటమిలోని పార్టీలు, తమ మధ్య సమతుల్యమైన ఒప్పందం కుదుర్చుకోవడానికి చాలా ఓపికగా చర్చలు జరిపాయని, అందుకే ఇంత సమయం పట్టిందని అన్నారు.

కీలక స్థానాలు ఇవే!

ఈసారి మంత్రి సెంథిల్ బాలాజీ- కరూర్ స్థానం నుంచి మారి, కోయంబత్తూరు సౌత్ నుంచి బరిలోకి దిగుతున్నారు. కాగా, సిట్టింగ్ మంత్రులైన కేఎన్ నెహ్రూ- మధురై సెంట్రల్ , తిరుచి వెస్ట్ నుంచి మళ్లీ ఎన్నిక కావాలని కోరుకుంటున్నారు. మంత్రి టీఆర్ బీ రాజా మళ్లీ మన్నార్గుడి నియోజకవర్గంలోనే తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని నిర్ణయించుకున్నారు. మరో మంత్రి ఐ పెరియస్వామికి దిండిగల్ , మంత్రి అన్బిల్ మహేశ్ పొయ్యమొళికి తిరువేరుంబార్ , గీతా జీవన్ కు తూత్తుకిడి సీట్లు కేటాయించారు. ఇవన్నీ డీఎంకేకు అత్యంత కీలకమైన స్థానాలు. ఇక వేలచ్చేరి, ఈరోడ్ నియోజకవర్గాలు మళ్లీ కాంగ్రెస్ కోటాలోకే వచ్చాయి. ఇక ఉదగమండలంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య ప్రత్యక్ష పోటీ జరగనుంది. కాంగ్రెస్ కు చెందిన ఇతర ముఖ్యమైన స్థానాల్లో శ్రీపెరుంబుదూర్ , కడలూరు, మైలాడుతురై, శివకాశి, కృష్ణగిరి, కన్యాకుమారి ప్రాంతంలోని విళవన్ కోడ్ , కిల్లియూర్ నియోజక వర్గాలున్నాయి. మరోవైపు వామపక్ష పార్టీలు వ్యూహాత్మకంగా అత్యంత ముఖ్యమైన స్థానాలను దక్కించుకున్నాయి. సీపీఐ తిరుప్పూర్ (నార్త్ ), భవానినగర్ , సీపీఐ(ఎం) పళని, తిరువొత్తియూర్ స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టనుంది. వీసీకేకు కట్టుమన్నార్కోవిల్ , తిరుప్పోరూర్ లాంటి నియోజకవర్గాలను కేటాయించారు. ఎండీఎంకే మధురై సౌత్, సిర్కాళితో సహా పలు కీలక స్థానాలు దక్కాయి.

మ్యానిఫెస్టో ఎప్పుడు?

ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని ఈ కూటమి, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మార్చి 29న తన మ్యానిఫెస్టోను విడుదల చేయనున్నట్లు పేర్కొంది.

డీఎంకేలో 60 కొత్త ముఖాలు

డీఎంకే ఈసారి చాలా జాగ్రత్తగా తన అభ్యర్థులను ఎంచుకుంది. ఇందులో అనుభవజ్ఞులతోపాటు, 60 మంది కొత్త వారికి అవకాశాలను కల్పించింది. డీఎంకే అభ్యర్థుల్లో 29 మంది న్యాయవాదులు, 17 మంది ఇంజినీర్లు, 15 మంది డాక్టర్లు, 7 పీహెచ్ డీ పట్టభద్రులు ఉన్నారు. అంతేకాదు 18 సీట్లను మహిళా అభ్యర్థులకు కేటాయించారు.

గట్టిపోటీ తప్పదా?

ఇప్పటికే ఏఐఏడీఎంకే, ఎన్ డీఏ కూటమి కలిసి పోటీ చేయాలని నిర్ణయించాయి. మరోవైపు విజయ్ నేతృత్వంలోని టీవీకే కూడా మొదటిసారి బరిలోకి దిగుతోంది. అయినప్పటికీ ప్రధాన పోటీ డీఎంకే, ఏఐఏడీఎంకెకు మాత్రమే ఉండొచ్చని అంచనాలున్నాయి. మరి తమిళ ఓటర్లు ఎవరికి పట్టం కడతారో చూడాలి.

# తొలి ముద్ద' కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: దేశంలో ప్రస్తుతం ఆహారభద్రత ఉంది కానీ, పౌష్టికాహారం అందట్లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనసభ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం కింద 'తొలిముద్ద' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రెడీ టూ కుక్ ఫుడ్ (ఉప్మా, కిచిడీ మిక్స్)ను బ్రేక్ ఫాస్ట్‌గా అందించనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ అమలు చేయడం వెనుక సహేతుక కారణం ఉందన్నారు. "బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టికాహారం అందిస్తున్నాం. పిల్లలకు పౌష్టికాహారం అందితేనే మానసిక ఎదుగుదల ఉంటుంది. అంగన్వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబసభ్యుల్లా భావిస్తోంది. వారి సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం. అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదు. సొంత భవనాలు నిర్మించే చర్యలు చేపట్టాం. సమతులాహారం లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయి" అని సీఎం అన్నారు.

# 10వ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి







**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** పదవ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులకు సూచించారు.శనివారం పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా పర్యటించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం చీఫ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో డ్యూటీ రిజిస్టర్, ప్రశ్నపత్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం అదేవిధంగా మెడికల్ సిబ్బంది గురించి ఆరా తీసి అక్కడ ఉన్న మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో మంచినీటి సదుపాయంతో పాటు మందులను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాధికారి రేణుకా దేవి, చీఫ్ సూపరింటెండెంట్ రాజులు ఉన్నారు.

# మొట్లపల్లి గ్రామంలో కూరగాయల సంత వేలం పాట..


Panchayathi Secretary
G.P. Mottlapally

Sarpanch
G.P. Mottlapally

**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో కూరగాయల అంగడి సంత వేలం పాట 30-3-2026రోజున సోమవారం రోజున ఉదయం 11 గంటలకు ఉంటుంది టైం దాటిన తర్వాత వస్తే డిపాజిట్ తీసుకోబడదు పాల్గొనేవారు ఉదయం 9 గంటల వరకు 5000 రూపాయలు డిపాజిట్ చేయాలని సంత వేలంపాటలో గెలుపొందిన వారు చెల్లించే డబ్బులు మూడు రోజుల వరకే చెల్లించవలెనని లేనియెడల గ్రామ పంచాయతీ తరపున లైసెన్స్ రద్దు చేయవలసి వస్తుందని సంత గెలుపొందిన వారు 40 రూపాయలు మాత్రమే సంతా అమ్ముకునే వారి దగ్గర తీసుకోవాలని అంతకంటే ఎక్కువ తీసుకున్న లైసెన్స్ రద్దు చేస్తామని సర్పంచ్ నరహరి వెంకటరెడ్డి, మరియు గ్రామ కార్యదర్శి సుజాత, ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎన్ ఎస్ యు ఐ ఎల్లప్పుడు విద్యార్థులతో ఉంటుంది





**విజేత చేవెళ్ల :** చేవెళ్ల పట్టణ కేంద్రంలోని మాదిగ బాలుల హాస్టల్ను ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ మండల కమిటీ సభ్యులు విద్యార్థులతో మాట్లాడి వాళ్ల సమస్యలను నేరుగా తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ చేవెళ్ల మండల కమిటీ సభ్యులు ఎండి సమీరుద్దీన్, సాయి, ఇర్ఫాన్, శ్యామ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా మేము ముంచాలో ఉంటాము అని అన్నారు.మన తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల మీద పెద్ద మనసు చూపుతో చేవెళ్లలో మాదిగ బాయ్స్ హాస్టల్ మంజూరు చేశారు మరి కొన్ని రోజుల్లో చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న మాదిగ బాయ్స్ హాస్టల్ కొత్త భవనం ప్రారంభం అవుతుంది అన్నారు. మరియు అదే విధంగా మన తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పెంచినటువంటి విద్యార్థులకు మెస్చార్జీలో పెంచారు కాబట్టి ఈరోజు విద్యార్థులు నాణ్యమైన భోజనం అందుతుంది దీనికి కారణమైన మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు మరియు విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ ఎస్ యు ఐ చేవెళ్ల కమిటీ సభ్యులు ఎండి సమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ పత్తి నర్సింలు



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం దామరకుంట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి.శనివారం రోజు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు రాజబోయిన లక్ష్మి శ్రీశైలం ఇళ్ళు నిర్మాణానికి భూమి చేసిన సర్పంచ్ పత్తి నర్సింలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో సహకారం అవుతుందని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తామని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ దేవి విజయ రమేష్,మండల సేవా అధ్యక్షులు వనం ఆంజనేయులు యాదవ్,పాలక వర్గ సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరిగూడ సహకార సంఘం సర్వసభ్య సమావేశం

### యురియాను సంఘ సభ్యులకు ఇచ్చిన తర్వాతే బయటి వారికి ఇవ్వాలి.

### రైతు మొద్దు అంజిరెడ్డి డిమాండ్.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్యేక అధికారి మనోజ్ హాజరయ్యారు. ముందుగా ఈ మధ్యకాలంలో మరణించిన రైతుల ఆత్మ శాంతి కోసం 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ సెక్రెటరీ బోసుపల్లి గణేష్ మాట్లాడుతూ... రైతుల సాగు అవసరాల కోసం, వివిధ రకాల రుణాలను సంఘం మంజూరు చేయుచున్నాము పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, మధ్య కాలిక రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు, స్వయం సహాయక బృందాలకు ఆర్థిక సహాయం అందించడానికి నిధులు మంజూరు చేయబడ్డాయని, వ్యవసాయ రుణాలతో పాటు సంఘం ఇతర సామాజిక, వ్యాపార సేవలను అందిస్తున్నాము అన్నారు. రైతులందరూ ఆమోదిస్తే కొత్త సభ్యులకూ నూతన సభ్యత్వం ఆమోదం చేస్తామన్నారు, కేంద్ర ప్రభుత్వం రైతుల ఉత్పాద సంఘాలను తెలంగాణ రాష్ట్రం నుండి 311 సంఘాలను ఎంపిక చేయగా అందులో మన సంఘం మొదటి స్థానంలో ఉందని ఇది మన సంఘానికి గర్వకారణం అన్నారు. రైతులు ఆర్గానిక్ పంటలపై దృష్టి సారించడానికి మన సంఘం నుండి 30 లక్షల రూపాయలు అందులో ఎన్సిడిసి ఈక్విటీ గ్రాండ్ 15 లక్షలు, సొసైటీ వాటా ధనం 15 లక్షల రూపాయలు అందుబాటులో ఉన్నాయని రైతులకు రసాయనిక ఎరువుల రహిత వ్యవసాయం పై అవగాహన కల్పించడం, వారు పండించిన పంటను ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా హైదరాబాదులోని కోపరేటివ్ సొసైటీలు, గ్రేటెడ్ కమ్యూనిటీలకు నేరుగా సరఫరా చేయడం ద్వారా రైతులకు లాభాలు కల్పించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. సంఘంలో రైతుల రుణాలు 4కోట్ల 75 లక్షలు బకాయిలు ఉన్నాయని రైతులు వెంటనే ఈ రుణాలను చెల్లించి నూతన రుణాలు పొందే వారికి సహకరించాలన్నారు. లేనియెడల వీరిపై బ్యాంకు చట్టం పరమైన చర్యలు తీసుకోబడుతుందన్నారు. మొద్దు అంజిరెడ్డి మాట్లాడుతూ... రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే మిగతా రైతులకు కూడా రుణాలు తీసుకోవడానికి డబ్బులు సంఘంలో ఉంటాయి కాబట్టి రైతులు సాధ్యమైనంత త్వరగా రుణాలు చెల్లించాలన్నారు. అలాగే యూరియా విషయంలో స్థానికంగా ఉండే సంఘ సభ్యులకు కాకుండా ఇతర ప్రాంతాల వారికి ముందుగా ఇవ్వడం చాలా దురదృష్టకరమన్నారు. దీనివల్ల ఇక్కడి ప్రాంత రైతులు యూరియా దొరకక నానా అవస్థలు పడుతున్నారు. కాబట్టి ముందుగా సంఘ సభ్యులకు ఇచ్చిన తర్వాతే బయటి సభ్యులకు యూరియా ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేస్తూ తక్షణమే అధికారులను ఒప్పించి ఈ దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని సెక్రటరీని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంచార్జ్ ఎం.రవికుమార్, లోన్ రికవరీ అధికారి నాగరాజు, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ బస్తీ హిందూసమ్మేళనం నూతన కార్యవర్గం కమిటీ ఎన్నిక

### ఏప్రిల్ 19 న హిందూ కార్యవర్గ సమావేశం.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** వీరపట్నం భగత్ సింగ్ బస్తి హిందూ సమ్మేళనం నూతన కార్యవర్గం కమిటీని ఎన్నుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి మహంకాళి దేవాలయం వద్ద భగత్ సింగ్ బస్తీ హిందూ సమ్మేళనం నూతన కార్యవర్గం కమిటీ ఎన్నిక జరిపారు. అధ్యక్షులుగా సమా మోహన్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా ఆముదల సందీప్, ఉపాధ్యక్షులుగా బొల్ల మహేందర్, గుంటి హరి, దివిటి మహేష్, హనుమంతు సుదర్శన్, కార్యదర్శులుగా బోల్ల కృష్ణ, నీళ్లం శివశంకర్, నీలం నవీన్, బోల్ల గణేష్, డా.ఎద్ల యాదగిరి, కోశాధికారి మాదాసు శ్రీరాములు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా భోగవరపు రమేష్ మాట్లాడుతూ... ముందుగా నూతన ఎన్నుకోబడ్డ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ ఆధ్వర్యంలో చేయబోవు కార్యక్రమాలు త్వరలో వెల్లడిస్తామని, ప్రతి హిందువును జాగృతం చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ కమిటీ పనిచేస్తుందన్నారు. ఏప్రిల్ 19 తేదీన హిందూ కార్యవర్గ సమావేశం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, వివిధ కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్లకు గంతలు కట్టుకొని వార్డు మెంబర్ నిరసన




**విజేత, ఇబ్రహీంపట్నం :-** యాచారం మండలం మాల్ గ్రామపంచాయతీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీజేపీకి చెందిన మొదటి వార్డు సభ్యురాలు స్వాతి తన వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమాచారం ఇవ్వకుండా కొనసాగిస్తున్నారని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నిరసనగా స్వాతి తన కళ్లకు గంతలు కట్టుకుని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ప్రజాప్రతినిధిగా తగిన గౌరవం ఇవ్వడం లేదని ఆమె ఆరోపించారు. “వార్డు మెంబర్‌గా ఉన్న నన్ను కనీసం పనుల ప్రారంభానికి కూడా పిలవడం లేదు. నా వార్డులో ఏం జరుగుతుందో నాకు తెలియని పరిస్థితి ఉంది” అంటూ ఆమె మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులపై సమాచారం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంటూ, వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శి స్పందించి పూర్తి వివరాలు వెల్లడించాలని స్వాతి డిమాండ్ చేశారు.

# ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ప్రవేశాల నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలి దళిత విద్యావంతుల వేదిక



**విజేత నల్లబెల్లి :** మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫీస్ ద్వారా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదకు దళిత విద్యావంతుల వేదిక ప్రతినిధులు విజ్ఞాపన పత్రాన్ని పంపించారు. ఈ సందర్భంగా వేదిక జిల్లా కార్యదర్శి పట్టు సాంబయ్య మాట్లాడుతూ, ఎస్సీ అభివృద్ధి శాఖ ఐటీడీఏ ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల నోటిఫికేషన్‌ను తక్షణమే విడుదల చేయాలని కోరారు.ఒకటవ తరగతి నుంచి నాలుగో తరగతి వరకు డే స్కాలర్స్‌కు, ఐదవ తరగతి నుంచి రెసిడెన్షియల్ పాఠశాలల ప్రవేశాల కోసం “బెస్ట్ అవైలబుల్ స్కీం” కింద నోటిఫికేషన్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విద్యా క్యాలెండర్‌కు అనుగుణంగా ప్రవేశాల ప్రక్రియను సమయానికి ప్రారంభించాలని తెలిపారు. విద్యార్థులు కులం, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలను పొందడానికి మండల తహసీల్దార్ కార్యాలయాలను సంప్రదించాల్సి ఉంటుందని, అందువల్ల నోటిఫికేషన్‌ను ఆలస్యం చేయకుండా వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ చర్యలు నిరుపేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు పరికిరత్నం, కొత్తగట్టు ప్రభాకర్, ఎస్పీఎం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు చెక్కలపల్లిలో విద్యుత్ సౌకర్యాల అభివృద్ధికి శ్రీకారం



**విజేత నల్లబెల్లి :** మండల పరిధిలోని మూడు చెక్కలపల్లి గ్రామం అభివృద్ధి దిశగా మరో ముందడుగు వేసింది. గ్రామంలో విద్యుత్ సౌకర్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో నూతన విద్యుత్ స్తంభాలు (కరెంట్ పోల్స్) ఏర్పాటు చేస్తూ ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కవిత దేవు నాయక్ స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పాత, దెబ్బతిన్న స్తంభాల స్థానంలో కొత్త విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ అంతరాయాలు తగ్గి, నిరంతర సరఫరా అందుతుందని పేర్కొన్నారు.ప్రతి ఇంటిలో వెలుగు నింపే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, గ్రామస్తులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పబ్బోజు నరసింహా చారి, బొమ్మిడి వెంకన్న, కంభంపాటి కరుణాకర్ రెడ్డి, మదార్ గ్రామపంచాయతీ సిబ్బంది, విద్యుత్ కాంట్రాక్టర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ ట్రాక్టర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షుడిగా ముదిరెడ్డి పవన్ రెడ్డి

### ఉపాధ్యక్షులుగా కోడి పాపయ్య, ఎడెల్లి సుధాకర్

### ప్రధాన కార్యదర్శిగా కోడి సర్వేశ్



**విజేత మరిపెడ :** మరిపెడ గ్రామ ట్రాక్టర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ నూతన అధ్యక్షుడిగా ముదిరెడ్డి పవన్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా గంధసిరి కృష్ణమూర్తి, కుడితి నరసింహ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కోడి పాపయ్య, ఎడెల్లి సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా కోడి సర్వేశ్, కోశాధికారిగా సుంకరి బిక్షం, కార్యవర్గ సభ్యులుగా కోడి మల్సూర్ యాదవ్, కోడి కొమరమల్లు, నక్క మల్లేశ్, అలువాల వెంకన్న, కోడి అశోక్, బయ్య జగదీష్, యాకూబ్ పాషా, లెంకల లెనిన్, మేకల విష్ణు, బొడ్డు వెంకన్న, భాషిపంగు రంజిత్, భాషిపంగు స్వామి, భాషిపంగు సందీప్, పల్లోల్ల మహేందర్, భాషిపంగు కన్నయ్యగారి సైదులు, భాషిపంగు సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పవన్ రెడ్డి మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని, ట్రాక్టర్ యజమానుల సమస్యల పరిష్కారం కోసం తమవంతుగా కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడు పవన్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.

# ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చడమే లక్ష్యం



**విజేత నల్లబెల్లి :** శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మేడపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన బాదావత్ జ్యోతి--మైసా, నడిగొట్టు వసంత--సూరయ్యలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంతో, ఆ ఇళ్ల స్థలాలలో ముగ్గు పోసి ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా గ్రామపార్టీ అధ్యక్షుడు వంగర వెంకన్న మాట్లాడుతూ, ప్రతి పేదవాడికి సొంత ఇల్లు కలగాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడపల్లి పంచాయతీ కార్యదర్శి ఉల్లెంగుల అనిల్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాలోతు మోహన్, మండల అధ్యక్షుడు మంద చింటూ, సీనియర్ నాయకులు కాడబోయిన సదానందం, ఆవుల ఐలయ్య, ఇట్టబోయిన రాజాలు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ న్యాయమూర్తి స్వాతి రెడ్డిని కలిసిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మో రెడ్డి

### న్యాయ మూర్తులు కొత్త రవి, మల్యాల సాహితిలను కలుసుకున్న కమిటీ సభ్యులు.



**విజేత షాద్నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇటీవలే ఎన్నికల్లో గెలుపొందిన జగన్మోహన్ రెడ్డి శనివారం నూతన కమిటీ సభ్యులతో కలిసి జిల్లా అదనపు జడ్జి స్వాతి రెడ్డి, అదేవిధంగా జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవిని, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితిని వారందరూ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం సమర్పించారు. సదరు న్యాయమూర్తులు ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు సబియా సుల్తానా, ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసమూర్తి, సహాయ కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, కోశాధికారి రహీముద్దీన్, లైబ్రరీ సెక్రటరీ జయమ్మ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ శంకర్, అసోసియేషన్ సభ్యులు రూప్ సింగ్, పబ్బే శ్రీశైలం, గణేష్ తదితరులు కలుసుకున్నారు..

# వేలూరు గ్రామంలో పోలీసుల భారీ తనిఖీలు

21 వాహనాలు, 14 ఆయుధాలు స్వాధీనం





**విజేత వేలూరు :** పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, నరసరావుపేట డివిజన్ పరిధిలోని చిలకలూరిపేట రూరల్ మండలం వేలూరు గ్రామంలో పోలీసులు శనివారం తెల్లవారుజామున కార్డన్ సెర్చ్ నిర్వహించారు. నరసరావుపేట డిఎస్పి హనుమంతరావు పర్యవేక్షణలో జరిగిన ఈ తనిఖీల్లో సబ్ డివిజన్ పరిధిలోని సి.ఐలు, ఎస్.ఐలు మరియు భారీ సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి వీధిని జల్లెడ పట్టిన పోలీసులు, సరైన పత్రాలు లేని 21 ద్విచక్ర వాహనాలను మరియు 14 ప్రాణాంతక ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి హనుమంతరావు మీడియాతో మాట్లాడుతూనియోజకవర్గంలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు మరియు అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులు గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిసలవుతుండటం ఆందోళనకరమని, అలవాట్లకు దూరంగా ఉండి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. "ఎక్కడైనా గంజాయి లేదా మాదకద్రవ్యాల విక్రయాలు, వినియోగం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం."హనుమంతరావు, డిఎస్పి, నరసరావుపేట

# విజయవాడలో ఐజేయు ప్లీనరీ సమావేశాలు..

అడపా అశోక్ కుమార్ ఆధ్వర్యంలో తరలివెళ్లిన చిలకలూరిపేట జర్నలిస్టులు..




**విజేత విజయవాడ :** విజయవాడ వేదికగా ఘనంగా నిర్వహించిన ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ ఐజేయు11వ ప్లీనరీ సమావేశాలకు చిలకలూరిపేట నియోజకవర్గ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ , ఏపీయూడబ్ల్యూజేఅలాగే ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ నాయకులు, సభ్యులు ఉత్సాహంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిలకలూరిపేటకు చెందిన జర్నలిస్టు ప్రతినిధులు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జర్నలిస్టుల ఐక్యతను చాటడంలోనూ, హక్కుల సాధనలోనూ ఇలాంటి వేదికలు ఎంతో దోహదపడతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడపా అశోక్ కుమార్, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, సీనియర్ రిపోర్టర్ ఆలపాటి ఆంజనేయులు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఉప్పాల సుభాని, సెక్రటరీ ఎస్ డి. సిద్ధిక్ , ఎన్. వి .ఎస్ ప్రసాద్, దివి దాసు, కొండపాటి రమేష్, నరసింహల శ్రీకాంత్, కొనికి సాంబశివరావు, శివ , ఫణి కుమార్ , బాలు నాయక్, రావిపాటి రాజా, పెనుమల మనోహర్, మరికొంతమంది తదితరులు ఉన్నారు.

# ప్రశాంతంగా బయాలజీ పరీక్ష



**విజేత,రామసముద్రం :** రామసముద్రం మండలంలోని జడ్పీ హైస్కూల్, ఏపీ మోడల్ స్కూల్, కస్తూరిభా గాంధీ పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి పబ్లిక్ బయాలజీ పరీక్ష ప్రశాంతంగా ప్రారంభమైంది. విద్యార్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. కేంద్రాల వద్ద సిబ్బంది విద్యా ర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏ ఎస్సై హిమాచలపతి, కానిస్టేబుల్ మహ్మద్ బాషా, మహిళా పోలీస్ లు, 144 సెక్షన్ అమలు చేసి పోలీస్ బందో బస్త్ ఏర్పాటు చేయడంతో పరీక్ష సజావుగా కొనసాగు తున్నాయి. జడ్పీ హైస్కూల్ హెచ్ ఎం చిట్టి బాబు ఏపీ మోడల్ ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్, కస్తూరిబాగాంధీ ప్రిన్సిపాల్ మస్తాన్ భీ పరీక్ష కేంద్రాలు వద్ద ఇన్విజిలేటర్లకు, సిబ్బంది కి వైద్యం సదుపాయాలు కల్పించారు.

# ఎకమామిడి గ్రామంలో నాణ్యతలేని సిసి రోడ్లు

రోడ్డు వేసిన మూడు రోజులకే నీళ్లతో నిండిపోయిన గుంతలు

ఇదేంటని అడిగితే బెదిరిస్తున్న నాయకులు

ఉన్నతాధికారులు స్పందించి వెంటనే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా నవాబ్ పెట్ మండల పరిధిలోని ఎక్ మామిడి గ్రామంలో గత కొన్ని రోజులుగా సిసి రోడ్లు పనులు జరుగుతున్నాయి. గత రెండు రోజుల క్రితం పత్తి రాజు అనే వ్యక్తి ఇంటి ముందు రోడ్డు సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. ఆ రోడ్డు వేసిన మూడు రోజులకే చినుకుల వర్షానికి గుంతల మయంగా మారి నీళ్లు నిలుస్తుండడంతో ఇదేంటని ప్రశ్నిస్తే ఎదురుగా మాట్లాడి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇంటి యజమాని పత్తి శ్రీకాంత్, పత్తి రాజు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. దీనిపైన వెంటనే ఉన్నతాధికారులు స్పందించి నాణ్యత లేని రోడ్లు వేస్తున్న కాంట్రాక్టర్ పై నాయకులపై చర్యలు తీసుకోవాలని వారు కోరుచున్నారు. సిసి రోడ్డుకు వాడే మెటీరియల్ లో ఇసుక లేకుండా డస్ట్ తో రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిమెంట్ చాలా తక్కువ మోతాదులో వాడుతున్నట్లు తెలిపారు. సమస్యలపై ప్రశ్నిస్తే భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# మతోన్మాదానికి వ్యతిరేకంగా భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత ఉద్యమించాలి

పి డి ఎస్ యు -పి వై ఎల్ -పి ఓ డబ్ల్యూ -టి యు సి ఐ.





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారత స్వతంత్ర ఉద్యమంలో పోరాడి బ్రిటీష్ ప్రభుత్వానికి సింహ స్వప్నంగా పోరాటం చేసి దేశ ప్రజలందరూ ఒకటేనని దేశమత విముక్తి కోసం చిరుప్రాయంలో ఉరి స్తంభాన్ని పూలమాలగ స్వీకరించి యువతరానికి ఆదర్శమూర్తిగా నిలిచిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల 95వ వర్ధంతి సభల సందర్భంగా ఖమ్మం నగరంలోని ట్యాంకుబండపై ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం పి ఓ డబ్ల్యూ జిల్లా కార్యదర్శి మంగతాయి,పి వై ఎల్ జిల్లా కార్యదర్శి భరత్, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు టి.లక్ష్మణ్, టుసి జిల్లా ఉపాధ్యక్షులు కే.శ్రీను బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా దేశ ప్రజలందరినీ ఐఖ్యపరిచి స్వతంత్రం ఉద్యమంలో సరుకుగా పాల్గొన్నటువంటి భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులు భారతమాత విముక్తి తన నిండు ప్రాణాలను ఆత్మబలం చేసినటువంటి స్థితి ఉన్నది కానీ నేడు అధికారంలో ఉన్నాపాలకవర్గాలు దేశంలో ప్రజలను రెండు వర్గాలుగా చీల్చి పరిపాలన కొనసాగిస్తున్నటువంటి స్థితి ఉంది కులం మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ ఉన్నది దేశంలో నిరుద్యోగము విలాయకాండము చేస్తున్నది నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి వాటిని పరిష్కరించే దిశగా పాలకులు ఆలోచించకుండా కులం మతం పేరుతోనే ప్రజల్ని కొట్టుకునే విధంగా చేస్తున్నటువంటి స్థితి ఉన్నది దీనికి వ్యతిరేకంగా దేశంలో ఉన్నటువంటి యువతరం క్షమించారని ఏ లక్ష్యం కోసం ఈ ఆశయ కోసమైతే భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ నిండు ప్రాణాన్ని ఆత్మ బలిదానం చేసిందో వారి ఆశయాల కోసం నేడు పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపైన ఐక్యంగా పోరాట నిర్వహించాలని అన్నారు ప్రపంచంలో జరుగుతున్నటువంటి యుద్ధం అది ఆయిల్ పై ఆధిపత్యం కోసం అమెరికా సామ్రాజ్యవాదం ఇజ్రాయిల్ ఇరాన్ పై చెస్తున్న యుద్ధంని ప్రజలందరూ ఖండించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్ శిరోమణి,టియుసిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి జి.రామయ్య ,పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు టి.ఝాన్సి సహాయ కార్యదర్శి పి.శోభ ,పివైల్ జిల్లా ఉపాధ్యక్షులు ధరణ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాల కార్యక్రమం







గర్భిణీలకు శ్రీమంతం గొప్ప కార్యక్రమం

పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు ఆదర్శం

రఘునాథపాలెం తహశీల్దార్ సంగుశ్వేత.

**విజేత ఖమ్మం ప్రతినిధి :-** కుల మతాలకు అతీతంగా, ధనిక పేద తారతమ్యం లేకుండా రఘునాథపాలెం లోని ఆరు కేంద్రాలలోని 12 మంది గర్భిణీలకు అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతం చేయటం గొప్ప కార్యక్రమమని, అట్టి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు ఆదర్శం అని తహశీల్దార్ సంగు శ్వేత అన్నారు.

**శనివారంనాడురఘునాథపాలెం-3** అంగన్వాడీ కేంద్రంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన సామూహిక శ్రీమంతాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్వయంగా శ్రీమంత కార్యక్రమంలో పాల్గొని, గర్భిణీలకు చీర, సారె, పండ్లు, మిఠాయి అందించి ఆశీర్వదించారు. రఘునాథపాలెం సెక్టార్ సూపర్ వైజర్ బి వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన శ్రీమంతాల కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ జిక్రిష్ణారావు, పంచాయతీ కార్యదర్శి వెచ్చా అనురాధ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధారుక్మిణి పాల్గొని గర్భిణీలను ఆశీర్వాదం అందించి, ట్రస్ట్ సేవలను ప్రస్తుతించారు. కార్యక్రమంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య తో పాటు అంగన్వాడీ ఉపాధ్యాయులు షేక్ నజ్మా, జి పార్వతి, ఇ లక్ష్మి, ఎన్ ఉపవాణి, టి. కవిత, డి. ఉషారాణి, గర్భిణీల బంధువులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 5న జిల్లా యాదవ, కురుమ ప్రజాప్రతినిధులకు కు ఘన సన్మానం

మేకల మల్లి బాబు యాదవ్, చిలకల వెంకట నరసయ్య,

చిత్తారు సింహాద్రి యాదవ్





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** అఖిల భారత యాదవ మహాసభ - గొర్రెల పెంపకం దారుల సంఘం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఏప్రిల్ నెల 5వ తారీఖు ఆదివారం రోజు 10:30 కు ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచిన యాదవ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తోపాటు ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిచిన ఖమ్మం జిల్లా యాదవ కురుమ ప్రజాప్రతినిధులు యాదవ కురుమ సర్పంచులు ఉపసర్పంచ్ లు, మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లకు బైపాస్ రోడ్డు, రామకృష్ణ ఫంక్షన్ హాల్, ఖమ్మంలో సన్మాన సత్కార కార్యక్రమంనిర్వహించబడుతుందని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, రాష్ట్ర కార్యదర్శి లోడిగ వెంకన్న యాదవ్, యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, దుబాకుల వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం నాడు జరిగిన పాత్రికేయుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ జిల్లాలోని యాదవులను రాజకీయంగా, సామాజికంగా చైతన్య పరచాలనే ఉద్దేశంతో ఇటీవల జూబ్లీహిల్స్ లో జరిగిన ఉప ఎన్నికలో అత్యధిక మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తోపాటు ఖమ్మం జిల్లాలో గెలిచిన యాదవ కురుమ ప్రజాప్రతినిధులను సన్మానించుకుంటున్నామని, తెలంగాణ రాష్ట్రంలో జనాభాపరంగా యాదవులు కురుమలు 18 శాతం ఉన్నప్పటికీ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దాదాపు మూడు లక్షలు జనాభా ఉన్నప్పటికీ అసెంబ్లీలో గాని, నామినేటెడ్ పోస్టులలో గాని, జిల్లాస్థాయిలో గాని రాజకీయంగా ప్రాతినిధ్యం లేకపోవడం దురదృష్టకరమని, ఇది కేవలం యాదవ జాతిలో ఐక్యత, మరియు సామాజిక చైతన్యం లేకపోవడమేనని, కొన్ని అభివృద్ధి చెందిన కులాలు వివిధ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ వారంతా ఐక్యంగా ఉండి రాజకీయ పదవులు అనుభవిస్తున్నారని, అలాంటి వారిని చూసి బీసీలు ఎంతో నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా యాదవ యువకులు యాదవ హక్కుల కొరకు,ఐక్యత పై రాజకీయాలకతీతంగా, వర్గాలకతీతంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్నదని పిలుపునిచ్చారు. యాదవులు కురుమలు బీసీలు ఎన్నో సంవత్సరాల నుండి పోరాటాలు చేస్తున్నా కూడా రాజకీయంగా ఎదగలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ కురుమ సంఘాల నాయకులు, మేధావులు పాల్గొంటున్నారని కావున ఈ సన్మాన కార్యక్రమాన్ని యాదవ కురుమలు రాజకీయాలు వర్గాలకతీతంగా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరరావు, గూదే భద్రయ్య, మల్లె బోయిన శ్రీనివాస్, కనక బండి విజయలక్ష్మి చంద్రకాని గట్టయ్య చంద్రకాని రమణ, తెల్లబోయిన రమణ బట్టు కోటేశ్వరరావు, మేకల సైదులు దొంత బోయిన ఉపేందర్, బండారు ప్రభాకర్, దేగల ఉపేందర్ బమ్మిడిశ్రీనివాస్,మోరి మేకల కోటయ్య మొరిమేకల నాగేశ్వరరావు, తోట అప్పారావు మేడిదల మల్లేష్, రాగం బాబురావు మలాది మల్లయ్య, మంద నాగేశ్వరరావు సత్తి వెంకన్న చింతల నరసింహారావు, ఇమ్మడి రామనాథం కాల్వ నరసింహారావు మేకల అశోక్, శ్రీశైలం యాదవ్, ఎర్రబోయిన నరసయ్య, వరదబోయిన నరసింహారావు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ, శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా టీం





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఖమ్మం దానవాయిగూడెం గ్రామంలోని చామకూరి రాములు వయస్సు 78 అనేటువంటి వ్యక్తికి ప్రమాదవశాత్తు దెబ్బ తగిలి కాలు ఇన్ఫెక్షన్ కావటంతో కుడికాలు పూర్తిగా తీసివేశారు. ఆనాటి నుంచి ఎంతో వేదనతో బ్రతికీడుస్తున్న చామకూరి రాములు గారికి బాసటగా నిలుస్తూ శ్రీ శ్రీ శ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ దరిపల్లి కిరణ్ మరియు టీం సభ్యుల చేత రాములు కి ట్రై సైకిల్ అందజేయడం జరిగినది. కూర్చున్న ప్రదేశం నుంచి కదలటానికి కష్టంగా ఉన్న తనకి సైకిల్ ని అందజేసి బ్రతుకుపై ఆశలు చిగురింప చేశారని రాములు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు తిగుళ్ళ వెంకటరమణ డాక్టర్ దరిపల్లి కిరణ్ తో పాటు కానుగుల రాధాకృష్ణ, నాంపల్లి పాపారావు, మొగిలిచర్ల వెంకటేష్, కొలిచలం చిరంజీవి, దరిపల్లి భాస్కర్, చాతరాజుపల్లి చందు, ఆవునూరి అశోక్, సోమనపల్లి శ్రీనివాస్ మరియు ప్రవీణ్ తో పాటుగా సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. మానవత్వం తో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న టీం సభ్యులను చామకూరి రాములు కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు అభినందించారు . జై శ్రీ శ్రీశ్రీ దక్షప్రజాపతి జై శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం.

# కీర్తి శేషులు పొదిల విజయలక్ష్మి చిత్రపటానికి నివాళులు అర్పించిన మంత్రి తుమ్మలనాగేశ్వరరావు



**విజేత ఖమ్మం ప్రతినిధి :** ఇటీవల కాలం ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు పొదిల రవికుమార్ మాతృమూర్తి ముదిగొండ మండలం ఖానాపురం మాజీ సర్పంచ్ పొదిల విజయలక్ష్మి అనారోగ్య కారణాలతో చనిపోయారు. ఆనాడు అందుబాటులో లేని కారణంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాలేకపోయారు. ఖమ్మం చర్చి కాంపౌండ్ నందు ఉన్న పొదిల రవికుమార్ ఇంటికి వెళ్ళి వారి మాతృమూర్తి చిత్రపటానికి నివాళులు అర్పించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. అనంతరం వారి తండ్రి పొదిల దేవేంద్రనాథ్ మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వారివెంట రాష్ట్ర గిడ్డంగులు చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ వడ్డేబోయిన నరసింహారావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, మిక్కిలినేని నరేందర్,స్థానిక కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకట్,చౌడెం నరసింహారావు , వెన్న పండు, జి వి వి ఎల్ నరసింహారావు, వాకాటి రమేష్, తిరుమలశెట్టి జయప్రకాశ్ మరియు గోకుల్ తదితరులు ఉన్నారు.

# 1962 పశుసంచార సేవల సకాల స్పందన పాడి రైతు గేదె కు తప్పిన ప్రాణాపాయం



**విజేత, సత్తుపల్లి :** ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండలం, లంకపల్లి గ్రామానికి చెందిన పాడి రైతు నక్క సుమన్ కి చెందిన సూడి గేదెకు శనివారం అత్యవసర వైద్య పరిస్థితి ఏర్పడింది. కాన్పుకు ముందే గేదెకు ప్రొలాప్స్ వెజైనా సమస్య తలెత్తడంతో రైతు తీవ్ర ఆందోళనకు చెంది వెంటనే సత్తుపల్లి పశుసంచార వాహనం 1962 సేవలకు సమాచారం అందించగా, వెంటనే స్పందించిన వైద్య బృందం సంఘటన స్థలానికి చేరుకుని, పేరావెట్ మల్లెల్ల జగదీష్, సహాయకుడు షేక్ సుభాని, వాహన చోదకుడు కెప్టెన్ వేమూరి మహాకవి గేదెను సమగ్రంగా పరిశీలించి, అక్కడికక్కడే అవసరమైన అత్యవసర వైద్యం అందించారు. సమయానికి అందించిన చికిత్స ఫలితంగా గేదె ఆరోగ్యం స్థిరపడింది. ఈ సేవలతో గేదె ప్రాణాపాయం తప్పడంతో రైతు సుమన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లంకపల్లి గ్రామస్తులు 1962 సిబ్బంది సేవలను ప్రశంసించారు. ఖమ్మం జిల్లా పశుసంచార వాహనాల 1962 మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్ అలాగే మూడు జిల్లాలను పర్యవేక్షిస్తున్న ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ నజీరుద్దీన్ సిబ్బందిని అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర పశువైద్య సేవల ప్రాముఖ్యతను ఈ ఘటన మరోసారి రుజువు చేసింది.

# గ్రామ పాలనలో వార్డు సభ్యులు కీలక పాత్ర వహించాలి

ప్రముఖ వ్యక్తిత్వవికాస నిపుణులు కాల్వ కుమార్.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** మంచాల గ్రామీణ పరిపాలనలో సర్పంచులతో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పరిపాలనలో భాగస్వాములు కావాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు కాల్వ కుమార్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండల కేంద్రంలో శనివారం వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమములో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ కార్యదర్శి సహకారముతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే బాధ్యత ఎంతో ఉన్నది, అందుకుగాను ప్రతి వార్డు సభ్యుడు నైతిక విలువలను, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించుకోవడంతో పాటు, రాజకీయాలపై అవగాహన పెంచుకొని గ్రామాల అభివృద్ధిలో సంపూర్ణ బాధ్యత వహించాలని అందుకోసం సాధారణ ప్రజలతో జీవనం కొనసాగిస్తూ ఉన్నత లక్ష్యాల కోసం గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఉమారాణి, టీ ఓ పి లు రాజ్ కుమార్, పర్వీన్, సంపత్ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ కు ఎలాంటి కొరత లేదు

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లాలో వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ కు ఎలాంటి కొరత లేదు, ప్రజలు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. జిల్లాలో వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని మినీ సమావేశ మందిరం నందు సివిల్ సప్లై అధికారులు, గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంకుల నిర్వహకులతో జిల్లాలో గ్యాస్ పెట్రోల్, డీజిల్ సరఫరా, వినియోగంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ సరఫరాకు ఎటువంటి కొరత లేదని, తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు అనవసర ఆందోళనకు గురికాకుండా, అవసరాన్ని బట్టి సమయానికి గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలో గ్యాస్ వినియోగదారులు తరచుగా అవసరం లేకుండా బుకింగ్‌లు చేయడం వల్ల సరఫరా వ్యవస్థపై అనవసర ఒత్తిడి ఏర్పడుతుందని తెలిపారు. గ్యాస్ బుకింగ్ చేసిన తర్వాత, సంబంధిత ఏజెన్సీలు వినియోగదారుల ఇళ్ల వద్దకే సిలిండర్‌ను సరఫరా చేస్తాయని తెలిపారు. ఎవ్వరూ గ్యాస్ ఏజెన్సీలు లేదా గోదాముల వద్దకు స్వయంగా వెళ్లి వేచి ఉండవద్దని స్పష్టం చేశారు. షెడ్యూల్ ప్రకారం వినియోగదారుల తేదీ వచ్చినప్పుడు గ్యాస్ సిలిండర్‌ను తప్పనిసరిగా ఇంటి వద్దకే అందజేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు కొరత లేదని, ప్రజలు పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరి కొరత ఉన్నదని సమస్యలు సృష్టించకుండా, అధిక మోతాదులో తీసుకొని ఇండ్లలో నిల్వ చేసుకోవద్దని, దాని ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున ప్రజలు అవసరానికి మాత్రమే తీసుకోవాలని సూచించారు. పెట్రోల్ బంకుల నిర్వహకులు వాహనాలలో మాత్రమే పెట్రోల్, డీజిల్ వేయాలని, క్యాన్స్ లో, బాటిల్స్ లో వేయరాదని, ప్రజలకు అవగాహన కల్పించాలని, స్కూల్, ఆసుపత్రి వంటి ప్రాధాన్యత కలిగిన వాహనాలకు సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడాలని, గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిల్వలు సరిపడా ఉన్నాయని, సరఫరాలో ఎలాంటి సమస్యలు లేవని ప్రజలకు గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంకుల నిర్వహకులు అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లా ప్రజలకు మరోసారి తెలియజేయునది ఏమనగా, గ్యాస్, పెట్రోల్, డీజిల్ సరఫరా నిరంతరంగా కొనసాగుతున్నందున ఎటువంటి ఆందోళన అవసరం లేదు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో సరఫరా సక్రమంగా కొనసాగుతోంది. కాబట్టి ప్రజలు అపోహలు, వదంతులను నమ్మకుండా ప్రశాంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి, జిల్లా సివిల్ సప్లై అధికారి వనజాత, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు రామేశ్వరి దేవి, కేషు రామ్, వ్యవసాయ శాఖ అధికారి ఉషా, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు, పెట్రోల్ బంకుల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప దైవ భక్తుడు ఎమ్మెల్యే జిఎంఆర్..

**పటాన్చెరు ఏపీఆర్ లో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ విశాలక్ష్మీ సమేత కాశీ విశ్వనాథ స్వామి, శ్రీ సీతా సమేత కోదండ రామచంద్రస్వామి ఆలయానికి 75 లక్షల భారీ విరాళం..**

**నేటి వరకు సొంత నిధులతో 210 కు పైగా దేవాలయాల నిర్మాణం..**

**ప్రతి ఒక్కరిలో భక్తి భావం , మతసామరస్యాన్ని పెంపొందించడమే మా లక్ష్యం**

**ఎమ్మెల్యే జిఎంఆర్**





**పటాన్చెరు విజేత :** ఒక వైపు అభివృద్ధిలో మరో వైపు ఆధ్యాత్మికలో పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రతీకగా నిలుపుతూ నేటితరం రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. నియోజకవర్గంలో ఏ గ్రామంలోనైనా గుడి, మసీదు, చర్చి నిర్మిస్తే తన వంతు సహకారాన్ని అందిస్తూ ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంపొందిస్తున్నారు. తాజాగా..పటాన్చెరు ఏపీఆర్ లో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ విశాలక్ష్మి సమేత కాశీ విశ్వనాథ స్వామి, శ్రీ సీతా సమేత కోదండ రామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి 75 లక్షల రూపాయల భారీ విరాళం అందించారు. శనివారం ఆలయంలో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ తన కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు 75 లక్షల రూపాయల విరాళానికి సంబంధించిన చెక్కులను ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మతాలు వేరైనా మనుషులందరూ ఒక్కటేనని.. మానవత్వం, ప్రేమ, శాంతి, మరియు సోదరభావం మతాల మూల సూత్రమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ధర్మాన్ని కాపాడుకుంటూ.. పరమత సహనాన్ని పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే గత 20 సంవత్సరాలుగా పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 210 కి పైగా దేవాలయాలు, వందకు పైనా మసీదులు, ఆశిర్ఖానాలు, 30 కి పైగా చర్చిలు నిర్మించి పరమత సహనానికి ప్రతీకగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దినట్లు తెలిపారు.. దైవం పట్ల అచంచల విశ్వాసం, నిష్కామ కర్మ, మరియు క్రమశిక్షణతో కూడిన జీవనం ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంచుతాయని అన్నారు. కుల, మత, వర్గ విభేదాలను మర్చిపోయి, మానవుడిగా ప్రతి ఒక్కరూ సన్మార్గాన్ని అనుసరించడమే నిజమైన భక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చిన్న మధు, ప్రభాకర్, సందీప్ రెడ్డి, అశోక్, వెంకటేష్, రాజు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మం నందు "సప్త కళల సమ్మేళనం "





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఫైర్ ప్రార్థవిక అండ్ పందు ఎంటర్టైన్మెంట్స్ వారు సమర్పించు సప్త కళల సమ్మేళనం తేదీ 29,3,2026 ఆదివారం సమయం సాయంత్రం 6.30 నిమిషాలకు వేదిక భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మం అందరు ఆహ్వానితులే. సప్త కళల సమ్మేళనం అతిథులుగా ముఖ్య అతిథిగా కురువెళ్ల ప్రవీణ్ కుమార్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మిత్ర గ్రూప్ చైర్మన్,సభ అధ్యక్షులు వేల్పుల విజేత ఖమ్మం కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి విశిష్ట అతిథులు కళాసారథి ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులుడాక్టర్ నాగ బత్తిని రవి, వివి అప్పారావు ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, బొమ్మ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ గుర్రం కాంతారావు , ట్రస్మ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చెల్లా శేషగిరిరావు అధ్యక్షులు ఖమ్మం జిల్లా ప్రవేట్ జూనియర్ కళాశాలలు యం డి జాఫర్ మతిన్ ట్రస్మా డివిజన్ అధ్యక్షులు కాళ్ల పాపారావు తెలంగాణ ఏజెన్సీ అతిథులుగా సప్త కళలు సమ్మేళనం పాల్గొంటారు. ఈ సందర్భంగా నాగబత్తిని రవి విజేత మేడం మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రదర్శనలు బొమ్మ డాన్స్ టీవీ అండ్ సినీ ఆర్టిస్ట్ జంక్షన్ శీను జూనియర్ చిరంజీవి డూప్ డాన్స్ డబల్ హిట్ డాన్స్ హలో మేన్ డాన్స్ స్ప్రింగ్ డాన్స్ వెరైటీ బొమ్మ డాన్స్ అరుణ్ కుమార్ చెన్నై వారి చే సైకిల్ రిమ్ములు డాన్స్ సింగిల్ లెగ్ ప్రభు చెన్నై వారి చే ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ సంస్కృతిక సారధుల ఆటపాట ఫైర్ కుటుంబం ప్రదర్శనలు ఫైర్ మ్యాజిక్ జగ్లింగ్ రింగ్ భరతనాట్యం స్కేటింగ్ పై భరతనాట్యం ఉంటాయి. అని ఈ సందర్భంగా తెలియజేసినారు అదే విధంగా ప్రేక్షక దేవుళ్ళు కవులు, కళాకారులు ప్రేక్షకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఫైర్ కుటుంబశీ ఈ సందర్భంగా కోరారు.

# నాలుగు నర తులాలసంచలనం సృష్టించిన వృద్ధులపై దాడి కేసు ఛేదన







**తులాల బంగారం రికవరీ, వాహనం స్వాధీనం**

**ముసుగు ధరించి దాడి... 48 గంటల్లోనే నిందితుడు అరెస్ట్**

**ప్రత్యేక బృందాలతో వేగవంతంగా కేసు ఛేదించిన పోలీసులు**

**మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస్ రావు, ఐపీఎస్**

**విజేత.శంకరంపేట :** మెదక్ జిల్లా శంకరంపేట మండలంలోని జంగరాయి గ్రామంలో వృద్ధ దంపతులపై పట్టపగలు దాడి చేసి దోపిడీకి పాల్పడిన సంచలన కేసును పోలీసులు ఛేదించారు. ఈ ఘటనలో నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి సుమారు నాలుగు నర తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం... జంగరాయి గ్రామానికి చెందిన తమ్మల నర్సింలు (48) ఫిర్యాదు మేరకు ఈ నెల 25న మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి ముఖానికి ముసుగు ధరించి వారి ఇంట్లోకి చొరబడ్డాడు. ఇంట్లో ఉన్న వృద్ధ దంపతులు తమ్మల అంజయ్య (85), సావిత్రమ్మ (80)పై ఇనుప రాడ్డుతో దాడి చేసి, వారి ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను దోచుకెళ్లాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తును వేగవంతం చేశారు. సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారంతో నిందితుడిని గుర్తించారు. శనివారం (28న) ఉదయం 9 గంటలకు తూప్రాన్ బస్ స్టాప్ వద్ద వరిగే వెంకట నారాయణ (40)ను అదుపులోకి తీసుకున్నారు. ఇతడు నాగిరెడ్డిపేట మండలం, కామారెడ్డి జిల్లా వాసి కాగా, ప్రస్తుతం తూప్రాన్‌లో నివాసం ఉంటున్నాడు. నిందితుడి వద్ద నుంచిరెండు నర తులాల బంగారు పుస్తెల తాడు, రెండు నర తులాల గొలుసు, అర్ధ తులం బంగారు ఉంగరం, అలాగే నేరానికి వినియోగించిన టీవీఎస్ ఎక్స్ ఎల్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మొత్తం సుమారు నాలుగు నర తులాల బంగారం రికవరీ చేసినట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తులో నిందితుడు అప్పులు తీర్చుకోవడం కోసం సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ దోపిడీకి పాల్పడినట్లు వెల్లడైంది. బాధితులు తనకు పరిచయం ఉన్న బంధువులేనని తెలిసినా, ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని గమనించి పథకం ప్రకారం నేరానికి పాల్పడినట్లు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో అదనపు ఎస్పీ మహేందర్, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ సూచనలతో రామాయంపేట సీఐ వెంకట్ రాజా గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు కృషి చేసి కేసును ఛేదించాయి. కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసు బృందాన్ని ఎస్పీ అభినందించి ప్రశంస పత్రాలు, నగదు బహుమతులు అందజేశారు. ఇలాంటి ఘటనల నేపథ్యంలో ప్రజలు అపరిచితులపై నమ్మకం ఉంచకుండా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు.

# జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ 10వతరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ







**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం జిల్లా కేంద్రంలోని జడ్పి హెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చీఫ్ సూపరింటెండెంట్ లక్ష్మి ప్రసన్నను పరీక్షలకు హాజరైన విద్యార్థుల సంఖ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.పరీక్షా కేంద్రంలో మొత్తం 200 మంది రెగ్యులర్ విద్యార్థులు,3మంది ప్రైవేట్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని,శనివారం నిర్వహించిన గణితం పరీక్షకు మొత్తం 203 మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు.అలాగే,పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిభిరాన్ని పరిశీలించినకలెక్టర్, అందుబాటులో ఉన్న మందులు, చికిత్సలపై వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులకు ఎలాంటి అస్వస్థత కలిగితే వెంటనే వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అత్యవసర మందులతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగరాజు, డిపార్ట్మెంటల్ అధికారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీసీ రోడ్డుకు భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్ కవితా రామ్మోహన్ రెడ్డి



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం మాజీ సీఎం దత్తత గ్రామం అయినా ఎర్రవల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాల లో భాగంగా శనివారం రోజు ఐదవ వార్డ్ లో నూతన సిసి రోడ్డు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ నారన్న గారి కవిత రామ్మోహన్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు . అనంతరం సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధియే ముందుకు సాగుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడమ సబితా కరుణాకర్ మరియు వార్డు సభ్యులు కుంట శ్రీను , పద్మ నాగేష్ యాదవ్, గౌడుగు కరుణాకర్, కూర రాజు, యాదగిరి బలిపురం, తొందురు శేఖర్, కుమ్మరి గణేష్ మరియు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గోదా ఆంజనేయులు,చింతకాయల స్వామి ప్రజలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత సైనిక విభాగంలో అగ్ని వీరుగా చేరుటకు పురుష అభ్యర్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా యువజన క్రీడల అధికారి**

**చిర్ర రఘు గౌడ్**



**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:**భారత ప్రభుత్వం, అగ్నిపథ్ పతకంలో భాగంగా భారత సైనిక విభాగంలో అగ్నివీర్ గా చేరుటకు పురుష అభ్యర్థుల నుండి 2027 సవత్సరమునకు గాను దరఖాస్తులను కోరుచున్నారు.అర్హతలు: వివాహం కాని పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులు ( 8వ తరగతి ఆ పైన చదివిన వారు,01.07.2005 నుండి 01.07.2009 మధ్యలో జన్మించిన వారై వుండాలి అని అన్నారు.కావున ఆసక్తి అర్హత కలిగిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని యువకులు 01.04.2026 తేది లోపు( డబ్ల్యు డబ్లుడబ్ల్యు, జైన్ఇన్ఇండియా ఆర్మీ.నైక్.ఇన్ )వెబ్ పోర్టు ద్వారా వివరముల కొరకు మరియు దరఖాస్తు చేసుకోవలసినదిగా కోరడమైనది తెలిపారు.

# పేదల గుర్తింపుకు ఇంటింటి సర్వే ప్రారంభం





**విజేత,,పినపాక :** పినపాక మండలం పోట్లపల్లి గ్రామంలో పేదల గుర్తింపునకు సంబంధించిన ఇంటింటి సర్వే కార్యక్రమం శనివారం నిర్వహించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో సర్పంచ్ మద్దెల సమ్మయ్య, ఉపసర్పంచ్ కోరిపెల్లి రవీందర్, మాజీ సర్పంచ్ తోలేం కళ్యాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ మ్యాప్‌ను గీసి, గ్రామంలోని ప్రతి కుటుంబ స్థితిగతులను ప్రజలకు స్పష్టంగా అర్థమయ్యే విధంగా వివరించారు. అర్హులైన పేదలను ఖచ్చితంగా గుర్తించి ప్రభుత్వ పథకాలు వారికి చేరేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. అవసరమైతే మరల ఇంటింటి సర్వే నిర్వహించి వివరాలను సేకరిస్తామని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ తోలేం కళ్యాణి మాట్లాడుతూ, 2003లో కూడా ఇలాంటి సర్వే నిర్వహించగా గ్రామానికి పలు అభివృద్ధి పనులు వచ్చినట్లు గుర్తుచేశారు. అదే విధంగా ఈసారి కూడా సర్వే ద్వారా నిజమైన లబ్ధిదారులను గుర్తించి గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు తోలేం మల్లేష్, ఉడుగుల రాము, కాంగ్రెస్ నాయకులు తోలేం కృష్ణ, పోలేబోయిన నాగేశ్వరావు, బడే అనిల్, చిట్టి శ్రీను, పోలేబోయిన రాంబాబు, ఏపీఎం విజయ, సీసీ వెంకటలక్ష్మి, సీఆర్పీలు పద్మ, అనూష, స్నేహ, అశ్విని, వీఓ అధ్యక్షులు బడే రమాదేవి, వీఓఏ బడే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**టీజీ ఎస్పీఎఫ్ అడిషనల్ కమాండెంట్ కోటేశ్వరరావు**





**విజేత,, పినపాక :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని పేరంటాల చెరువు వద్ద టీజీ ఎస్పీఎఫ్ బీటిపిఎస్ యూనిట్ ఆధ్వర్యంలో "స్వచ్ఛ తెలంగాణ--క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీ ఎస్పీఎఫ్ అడిషనల్ కమాండెంట్ కోటేశ్వరరావు, అసిస్టెంట్ కమాండెంట్ తిరుపతి పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం చెరువు పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త చెదారాన్ని తొలగించి పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో అడిషనల్ కమాండెంట్ కోటేశ్వరరావు మాట్లాడుతూ డైరెక్టర్ జనరల్ టీజీ ఎస్పీఎఫ్ స్వాతి లక్రా ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము అని, పర్యావరణాన్ని కాపాడితే అది మనల్ని ఎల్లప్పుడూ కాపాడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పారేయకుండా ఒకచోట చేర్చి సరైన విధంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు చెరువుల్లో కలవడం వల్ల ఆ నీటిని తాగే జీవులు అనారోగ్యానికి గురవుతున్నాయని, భూసారం కూడా దెబ్బతింటోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని గ్రామం, మండలం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ ప్రాంత దినదిన అభివృద్ధి కోసం గ్రామస్తులు, అధికారులు పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రమేష్, చందు, సర్పంచ్ ఉషారాణి, ఉప సర్పంచ్ రమేష్ ఎస్పీఎఫ్ కానిస్టేబుళ్లు సిబ్బంది, వార్డ్ నెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శివార్ వెంకటాపూర్ లో వైభవంగా సీతారాముల కళ్యాణం

సీతా రాముల కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు, పుస్తె మట్టెలు బహుకరణ

మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు స్థానిక సర్పంచ్ తుమ్మల కనకయ్య





**విజేత గజ్వేల్ :** శ్రీరామ నవమి పురస్కరించుకొని సీతారాముల కళ్యాణం కమనీయం రమణీయంగా సాగింది. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో గ్రామ పెద్దలు హనుమాన్ దేవాలయం లో తొలిసారిగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు ఆకాశమంతా పందిరి వేసి పువ్వులతో ముస్తాబు చేసి శాస్త్రోక్తంగా వేద పండితుల మంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలకు గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ సతీ సమేతంగా పాల్గొని పట్టు వస్త్రాలు, పుస్తె మట్టెలు అందజేసి సాంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకుని ఆశీర్వచనం తీసుకుని భక్తి భావాన్ని చాటుకున్నారు. గ్రామంలో శ్రీరామ జయ రామ జయజయ రామ నినాదాలు మారుమగాయి. సీతారాముల కళ్యాణాన్ని తిలకించిన భక్తులు ఆనంద భాష్పాలతో పులకించిపోయారు.గ్రామంలో ఏర్పాటు చేసిన కళ్యాణ మహోత్సవాల్లో భక్తులందరూ సీతారాములను దర్శించుకున్నారు.గ్రామంలో మొదటిసారిగా కళ్యాణ మహోత్సవాలు జరపడంతో గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని కళ్యాణ మహోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. తొలిసారి సీతారాముల కళ్యాణ మహోత్సవం జరగడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ప్రతి సంవత్సరం ఇలాగే ప్రశాంతమైన వాతావరణంలో కళ్యాణ మహోత్సవం నిర్వహించుకోవాలని పలువురు పెద్దలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పురోహితులు గ్రామ పెద్దలతో మాట్లాడుతూ శ్రీరాముడి దివ్య ఆశీస్సులతో గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో,సిరి సంపదలతో ఉండాలని ఆకాంక్షించి ఆశీర్వదించారు.అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు వితరణ గాయించి.అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కాంతి వెలుగులు చిమ్ముతున్న ఫౌంటెన్

విజేత వార్త ఎఫెక్ట్


విజేత
2026-03-18
https://epaper.vijethadaily.com/
కళావిహీనం చొప్పదండి పట్టణం



**విజేత చొప్పదండి :** చొప్పదండి పట్టణం ఎన్టీఆర్ చౌరస్తాలో కళావిహీనంగా ఉన్న చేనేత విగ్రహం పనిచేయని ఫౌంటెన్ వార్తకు స్పందించి ఫౌంటెన్ ప్రారంభించారు, విజేత పత్రిక లో వచ్చిన కళావిహీనం చొప్పదండి పట్టణం వార్త కథనంకు స్పందించిన చొప్పదండి పట్టణ పద్మశాలి కుల బంధువులు సుమోటోగా స్వీకరించి చేనేత విగ్రహము ఉన్న ప్రాంగణశీ లో కలర్స్ వేయించి ఫౌంటెన్ను ప్రారంభం చేశారు, నేతన్న విగ్రహం వెలుగులతో నీటితో ఫౌంటెన్ ఎన్టీఆర్ చౌరస్తా అందంగా కనిపిస్తుందని పట్టణ ప్రజలు విజేత పత్రికకు పద్మశాలి కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు ప్రారంభం



**విజేత చొప్పదండి :** చొప్పదండి మండలంలోని మంగళపల్లి గ్రామంలో ఈ జి ఎస్ నిధుల నుండి మంజూరైన 10 లక్షల రూపాయల సీసీ రోడు ను, గ్రామ సర్పంచ్ పెద్దెల్లి శారదసురేష్, ఉప సర్పంచ్ వెల్మ ఏవన్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు ప్రారంభించారు. ఇట్టి సిసి రోడును ఎనిమిదో వార్డ్ ఎస్సీ కాలనీలోఅలాగే కురుమ వాడలో నిర్మిస్తున్నట్టు ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెల్మ మల్లారెడ్డిమాజీ సర్పంచులు వెల్మ తిరుపతిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరగల శేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెల్మ బాలకృష్ణారెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు,గ్రామ పెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేట లో ఆటో డ్రైవర్లకు అవగాహన




**విజేత: పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట్ మండల పోలీస్ స్టేషన్ లో శనివారం నాడు మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశానుసారం పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్రివ్ హాలోవి (ూతీతీఱజవ ఖశ్రీశ్రీఱజవ) 3వ దశ ప్రోగ్రాంలో భాగంగా పేట పోలీస్ స్టేషన్ నందు ద్విచక్ర వాహనదారులు , ఆటో డ్రైవర్లతో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ రెడ్డి,ఏఎస్ఐ సంగయ్య, పోలీస్ సిబ్బంది, వాహనదారులు, డ్రైవర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయలలో రూ.7 కోట్లతో 12 కాటేజీల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన పర్యాటకశాఖ

వెల్లడించిన మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి



**విజేత, పాపన్నపేట :** తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గా భవాని మాత సన్నిధిలో భక్తుల వసతి సదుపాయాలు-భక్తుల సౌకర్యార్థం రూ.7 కోట్లతో 12 కాటేజీల నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ పర్యాటకశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి తెలిపారు. గతంలో తాను ఏడుపాయల్లో భక్తులకు వసతి సదుపాయాలు కల్పించాలని పర్యటక శాఖ మంత్రి, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. తన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ ఆదేశాలతో ఇంజనీరింగ్ అధికారులు 7 కోట్లతో 12 కాటేజీల నిర్మాణానికి లైన్ ఎస్టిమేట్స్ వేసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి పర్యాటకశాఖ మేనేజింగ్ డైరెక్టర్ మంజూరు ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల్లో యాత్రికులకు సరైన సౌకర్యాలు వసతి సదుపాయాలు లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పర్యాటక శాఖ ద్వారా ఏడుపాయల్లో 12 కాటేజీల నిర్మాణానికి ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేసిన భక్తులకు ధన్యవాదాలు

ఆలయ నిర్వాహకులు మాజీ కౌన్సిలర్ ప్రభురెడ్డి



**విజేత,పాపన్నపేట :** మెదక్ పట్టణంలోని ద్వారాకానగర్ శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవాన్ని అంగరంగవైభవంగా నిర్వహించడానికి సహకరించిన వారందరికీ, పెద్దఎత్తున హాజరై విజయవంతం చేసిన భక్తులకు, దాతలకు, సేవాపరంగా సహకరించిన అందరికి ఆలయ నిర్వాహకులు, మాజీ కౌన్సిలర్ వి ప్రభురెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆలయ కార్యక్రమాలలో ఇదే ఉత్సాహంతో పాల్గొనాలని కోరారు.

## సింగరేణి బొగ్గు ఉత్పత్తి లక్ష్యంలో సత్తుపల్లి అగ్రగామి

జి.ఎం కు శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్టీయూసీ నేత తీగల క్రాంతికుమార్.



**విజేత, సత్తుపల్లి :** సింగరేణి సత్తుపల్లి నుండి అత్యధికంగా సుమారు 15 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా మరియు ఆర్థిక సంవత్సరంలో సత్తుపల్లి ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినందుకు గాను సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సత్కరించిన ఐఎన్టీయూసీ జాయింట్ జనరల్ సెక్రెటరీ తీగల క్రాంతికుమార్. క్రాంతి కుమార్ ఏరియా ఉద్యోగులకు అభినందనలు తెలుపుతూ సత్తుపల్లి ఏరియా ఉత్పత్తి సాధనలో జి.ఎం చింతల శ్రీనివాస్ దిశ నిర్దేశంతో ఉత్పత్తి సాధనలో కృషిచేసిన ఏరియా ఉద్యోగులు , అధికారులు , డి.ఎల్.ఆర్ ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఏరియా కు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడంలో ఉద్యోగస్తులు అధికారులు , యూనియన్ ప్రతినిధులు ఎవరికి వారు వారి వారి కేటాయించిన పనులలో రక్షణతో నిర్వర్తించి ఏరియాను నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోగలిగమన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న ఆర్థిక సంవత్సరాలలో నిర్దేశించిన లక్ష్యాన్ని రక్షణతో పూర్తి చేయాలని సంస్థ అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమించి కృషిచేయాలని , సింగరేణి సంస్థను కాపాడే బాధ్యత మన అందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన సత్తుపల్లి ఏరియా ఉద్యోగులకు , అధికారులకు , యూనియన్ ప్రతినిధులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ ఓ టు జి.ఎం బొల్లం శ్రీనివాస్ , ప్రహల్లాద్ ( ప్రాజెక్ట్ ఆఫీసర్ , జే.వి.ఆర్ ఓ సి ) , సునీల్ వర్మ ( ప్రాజెక్ట్ ఆఫీసర్ , కిష్టారం ఓసి ) , సోమశేఖర్ ( డీ.జి.ఎం , జే.వి.ఆర్ సి.హెచ్ పి ) , రాజేశ్వరరావు ( మేనేజర్ , జే.వి.ఆర్ ఓసి ) , రామకృష్ణ ( మేనేజర్ , కిష్టారం ఓసి ) ఇతర అధికారులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ముచ్చింపుల తండ సర్పంచ్



**విజేత నల్లబెల్లి :** మండలంలోని ముచ్చింపుల తండ గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మచ్చిక రవి ,ఉప సర్పంచ్ గుగులోత్ శోభన్ ప్రారంభించారు. ఈ వైద్యశిబిరం లో 70 పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయడమైనది. అనంతరం మండలంలోని పశు వైద్యాధికారి డాక్టర్ వేణు మాట్లాడుతూ గాలి కుంటు వ్యాధి పశువులకు సోకితే పశువులు నిరసించి అధిక జ్వరంతో బాధపడతాయి. పశువులకు నోటిలో, కాళ్ళలో పుండ్లు ఏర్పడి బాధపడతాయి. వ్యాధి సోకిన పశువులలో పాల ఉత్పత్తి తగ్గిపోతుంది. పని సామర్థ్యం తగ్గిపోతుంది. సంవత్సరంలోపు పశువులు మరణించే అవకాశం ఉంది అని అవగాహన కల్పించడం జరిగింది .కావున రైతులు అందరూ టీకాలు వేయించుకొని తమ పశువులకు వ్యాధి సోకకుండా చూసుకోవాలని మండల పశువైద్యాధికారి రైతులకు తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలు జాతీయ గాలి కుంటు వ్యాధి నివారణ కార్యక్రమం లో భాగంగా నిర్వహించే ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది కరుణాకర్, నరసింహ,వంశీ ,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ చేసిన : సర్పంచ్ సబిత యుగేందర్ రెడ్డి



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బాచుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నూతనంగా మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇల్లుకు గ్రామ సర్పంచ్ సబితా యుగేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో గుండవెల్లి అండాలుకు ఇందిరమ్మ కు ఇల్లు సాంక్షన్ కావడంతో ప్రొసీడింగ్ ఇచ్చి ముగ్గు పోయడం జరిగింది, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో నిరుపేదైలన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూస్తానని ఇల్లు లేని కుటుంబం ఏ ఒక్కరు ఉండదని గ్రామాన్ని అభివృద్ధి చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు, సామాన్యుడిని అభివృద్ధి చేయడమై నా లక్ష్యమని ఎ సమస్యలు ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకురావాలని సర్పంచి సబిత యుగేందర్ రెడ్డి, తెలిపారు , ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సబిత యుగేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ నరేష్, వార్డ్ మెంబర్స్, నరసింహ, కృష్ణ, ఎంగిరి శెట్టి, రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి, శ్రీనివాస్ గౌడ్, యుగేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రీశైలం, రాఘవేందర్, శ్రీశైలం,కత్తుల వెంకటేష్, నాగేష్ గౌడ్, లక్ష్మణ్, గ్రామ పెద్దలు వెంకటయ్య, శ్రీకాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

## డేర్ కళాశాలలో విజయవంతమైన ప్లేస్మెంట్స్ ట్రైనింగ్, ఓరియంటేషన్ ప్రోగ్రాం



**విజేత ఖమ్మం ప్రతినిధి :-** స్థానిక దరిపల్లి అనంతరాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డిప్లమా,బిటెక్,ఎంబీఏ) కళాశాలలో బజాజ్ ఫిన్ సర్వ్ వారి సౌజన్యంతో ప్లేస్మెంట్స్ ట్రైనింగ్ మరియు ఓరియెంటేషన్ ప్రోగ్రాం విజయవంతంగానిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, లెక్చరర్స్ పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రైనర్ చంద్రవదన మాట్లాడుతూ డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఉచితంగా ప్లేస్మెంట్స్ ట్రైనింగ్ అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాలలో తమ పేర్లను నమోదు చేసుకుని ప్రతిరోజు నిర్వహించే ట్రైనింగ్ కార్యక్రమాలకు హాజరుకావాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్ దరిపల్లి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థుల్లో అవసరమైన నైపుణ్యాల లోపం కారణంగా ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 120 గంటల సమగ్ర ట్రైనింగ్ ద్వారా విద్యార్థులను ఉద్యోగాలకు సిద్ధం చేసి, వారికి ప్లేస్మెంట్లు కల్పించడం లక్ష్యంగా దరిపల్లి ప్లేస్మెంట్ వింగ్ ఈ కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు.పరిమిత సీట్లు మాత్రమే కలవు.విద్యార్థులు మరిన్ని వివరాల కోసం కళాశాల ఏవో చిరంజీవి ని 8886667138 లో సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కరెస్పాండెంట్ దరిపల్లి స్వాతి, వైస్ ప్రిన్సిపాల్ చైతన్య, అలాగే కళాశాల అభివృద్ధికి తోడ్పడుతున్న విభాగాధిపతులు ఏవో చిరంజీవి, సద్దాఫ్, రవి కుమార్, ప్రసాద్, రమ్యశ్రీ, ప్రవీణ్ ప్రసన్న, రహమతి, విజయభవాని మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బెల్లంపల్లి ఆధ్వర్యంలో అంబలి పంపిణీ చేయడమైనది



**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణం అంబేద్కర్ చౌరస్తా మార్కెట్ ఏరియాలో భవన నిర్మాణ కార్మికులకు నిరుపేదలకు కూలీలకు ఆటో డ్రైవర్లకు బాటసారులకు చిరు వ్యాపారస్తులకు సమయం 12 గంటలకు నుంచి మధ్యాహ్నం 1 30 గంటలకు వరకు అంబలి పంపిణీ చేయడం అయినది ఎండలకు ప్రజల దాహాన్ని తీర్చిన వాకర్స్ సభ్యులు కు ధన్యవాదాలు పలువురు ప్రజలు అన్నారు అంబలి పంపితే 2 వ రోజు దాత కీర్తిశేషులు హరి కిసాన్ సోనీ కుటుంబ సభ్యుల సాకారంతో అంబలి పంపిణీ చేయడం అయినది దాతల సహకారంతో ప్రతిరోజు అంబలి పంపిణీ ఉంటుందని ఈరోజు అంబలితోపాటు ఒ జిలేబి కారా పంపిణీ చేయడమైనది ఈ కార్యక్రమం లో నాయకులు రంగ రామన్న,గెల్లి జయరాం,గరిగే రాజ్ కుమార్,ముత్తె వెంకట్ రాజం,మాదరబోయిన రాజేందర్, నాగుల లింగయ్య, తిప్ప శ్రీనివాస్, కందుల సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు

## మహేశ్వరంలో ఈనెల 30న తై బజార్, మేకల సంత వేలం పాట

పంచాయతీ సెక్రెటరీ సుజాత



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర ప్రతి శుక్రవారం నిర్వహించే తైబజార్, మేకల సంత 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, పాలక వర్గ సభ్యుల ఆద్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయము ఆవరణలో ఈనెల 30 తేదీన సోమవారం ఉదయం 10.30 నిమిషాలకు వేలం పాట నిర్వహించడం జరుగుతుంది, కావున ఇట్టి వేలం పాటలో పాల్గొనాలనుకున్నవారు వారు వేలం పాటదారులు ముందస్తుగా 5000/- గ్రామ పంచాయతీ ఖాతా నందు డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనవలసిందిగా పంచాయతీ సెక్రెటరీ సుజాత, తెలిపారు,

## క్రీడాకారులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేసిన అచ్చంపేట్ సర్పంచ్ సంకు లక్ష్మయ్య సార్



**విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలోని అచ్చంపేట గ్రామంలో ? గ్రామ యువత క్రీడల్లో రాణించాలనే లక్ష్యంతో సర్పంచ్ సంకు లక్ష్మయ్య సార్ తన సొంత ఖర్చుతో ఈరోజు స్థానిక యువతకు క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు శారీరక దారుఢ్యానికే కాకుండా మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని, యువత దురలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ క్రీడాకారుల్లోని నైపుణ్యాన్ని వెలికితీసేందుకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. సర్పంచ్ చొరవను అభినందిస్తూ క్రీడాకారులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ క్రీడాకారులు, యువకులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన అవినీతి అధికారులు



**విజేత గజపతినగరం (మెంటాడ) :** గజపతినగరం పంచాయతీరాజ్ డివిజనల్ ఆఫీసులోమెంటాడ మండలం పంచాయతీ రాజ్ జేఈ గౌతమ్ నాయుడు, వర్క్ ఇన్స్పెక్టర్ సంతోష్ 1.5 లక్షలు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. మండల కేంద్రమైన మెంటాడలో సిసి రోడ్ మరియు రెండు రచ్చబండలు సంబంధించిన వర్క్ పూర్తయిన పనులకు 5 లక్షలు బిల్లు మంజూరు చేసేందుకు1.5 లక్షలు డిమాండ్ చేయడంతో మెంటాడ సర్పంచ్ రేగిడి రాంబాబు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా గజపతినగరం పంచాయతీరాజ్ డివిజనల్ కార్యాలయంలో మెంటాడ మండల పంచాయతీరాజ్ జేఈ గౌతమ నాయుడు, వర్క్ ఇన్స్పెక్టర్ సంతోష్ 1.5 లక్షలు మెంటాడ గ్రామ సర్పంచ్ రేగిడి రాంబాబు నుండి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగింది. ఏసీబీ డిఎస్పి కేసు బుక్ చేసి విచారించడం జరిగింది.

# పండిట్ దిన్ దయాల్ శిక్షణ తరగతుల కార్యక్రమం



**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** నగర పంచాయతీలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పైలా సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆఫీసులో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ తరగతులు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందు రోజు సాయంత్రం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరూ పార్టీ ఆఫీసులో కలుసుకొని రాత్రి అక్కడే బస చేసి ఈరోజు ఉదయం తెల్లవారుజామునే లేచి యోగా ఆసనాలు వేసి ఆ తదుపరి అల్పాహారం భుజించిన తర్వాత భారతీయ జనతా పార్టీ జిల్లా నుంచి వచ్చిన పెద్దలతో వివిధ కాలాంశముల గురించి భారతీయ జనతా పార్టీ విశిష్టత గురించి సవివరంగా వివరించడం జరిగింది. తదనంతరం అందరూ భోజనాలు చేసి మరి కొంతసేపు కార్యక్రమం నిర్వహించుకుని ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం అర్బన్ మండలాధ్యక్షుడు పైల అయ్యప్ప ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షుడు నీలి సురేష్ జిల్లా నుంచి వచ్చిన కుండల సాయికుమార్, సింగిలీదేవి సత్తిరాజు, ఉమ్మడి వెంకట్రావు, డి,వీఎస్ రాజు,గంగాధర్,చింతల పాండవులు,కర్రోదు గణేష్,పొన్నాడ సత్తిబాబు,రౌతు వెంకన్న బాబు,సామంతుల భక్తాంజనేయ,పొట్లూరి అప్పారావు,గండేటి వేణు,కూరాకుల రాజా,నీరుకొండ సత్యనారాయణ,తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదర్శపాలకుడు శ్రీరామ చంద్రులు..

## గొల్లవాని తిప్ప గ్రామంలో శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు...





విజేత భీమవరం: భీమవరం, గొల్లవాని తిప్ప,కొమరాడ శ్రీరాముని ఆశీస్సులతో అందరూ సంతోషం, శాంతి, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం గొల్లవాని తిప్ప గ్రామంలో శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. కొనిశెట్టి రామలింగేశ్వరరావు దంపతులచే సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే అంజిబాబు స్వామివారిని దర్శించుకున్నారు. మర్యాద పురుషోత్తముడైన శ్రీరాముని జీవితం, ఆయన కర్తవ్య దీక్ష, సమున్నత ఆదర్శాలు సర్వ మానవాళికి మార్గదర్శకం, ప్రేరణాత్మకమని పేర్కొన్నారు. అనంతరం కొమరాడ గొర్లమూడి రామాలయం దగ్గర సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే అంజిబాబు పాల్గొని దర్శించుకున్నారు.కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ బండి రమేష్, వబిలి శెట్టి రామకృష్ణ, యర్రంశెట్టి శివకృష్ణ, యర్రంశెట్టి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.ద

# తుంకిపల్లి లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ



**విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండలంలోని తుంకి పల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మహిళలు సంప్రదాయ బోనాలు సమర్పించారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో కళకళలాడింది ఈ కార్యక్రమానికి ముదిరాజ్ సంఘం పెద్దలు, మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, నిజాంసాగర్ ఎస్సై జె. శివకుమార్, గ్రామ సర్పంచ్ కుమ్మరి రాములు, ఉప సర్పంచ్ భీమన్ పల్లి శంకర్ పాల్గొన్నారు. వారు దేవతలకు ప్రత్యేక పూజలు చేసి గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. అలాగే గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల పండుగను ఉత్సాహంగా నిర్వహించారు. సంప్రదాయ నృత్యాలు, డప్పు వాయిద్యాలతో గ్రామంలో పండుగ సందడి నెలకొంది. మొత్తం మీద తునికి పల్లి గ్రామంలో బోనాల పండుగ ఘన విజయవంతంగా జరిగింది

# తెదేపాతో తెలుగు వారికి గుర్తింపు...

## భీమవరం మండలం నరసింహపురం, తాడేరు, వెంప, శ్రీరాంపురం, గొల్లవాని తిప్ప, గుట్లపాడు గ్రామంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



**విజేత,భీమవరం ;** భీమవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పోలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మీ ఆధ్వర్యంలో భీమవరం పట్టణం భీమవరం మండలంలో టిడిపి జెండా స్థూపాల ప్రారంభోత్సవాలు జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ జాతీయ రాజకీయాల్లో కీలక శక్తిగా తెలుగు ప్రజలకు గుర్తింపు తెచ్చిందన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షుడు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా వారం రోజులు ముందుగానే ప్రతి గ్రామము వార్డులలో టిడిపి జెండా నూతన స్థూపాల నిర్మాణం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తోట సీతారామలక్ష్మికి ధన్యవాదాలు తెలుపుతూ రేపు జిల్లా టిడిపి కార్యాలయంలో జెండా ఆవిష్కరణ టిడిపి సీనియర్ నాయకులకు సన్మాన అభినందన కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. ఏపీడబ్ల్యూసీ ఎఫ్‌సీ చైర్‌పర్సన్ పీతల సుజాత మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశంపార్టీ ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం అపర్నిసలు కృషి చేస్తుందన్నారు. భీమవరం పట్టణ 36వ ఆరేటినగర్ భీమవరం మండలం నరసింహపురం, తాడేరు, వెంప, శ్రీరాంపురం, గొల్లవాని తిప్ప, గుట్లపాడు గ్రామంలో టిడిపి స్థూపాలను ప్రారంభించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఏఎంసీ చైర్ పర్సన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు మాట్లాడుతూ 43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ నందమూరి తారక రామారావు దివ్య ఆశీస్సులతో సంచలనంగా ఆవిర్భవించిన తెలుగుదేశం దేదీప్యమానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగగుణం కారణమని చెప్పారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శిలు కోళ్ల నాగేశ్వరరావు, శ్రీనివాస్ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన టిడిపి అనేక సంస్కరణలతో తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయన్నారు. కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ పీకపై కత్తిపెట్టినా 'జై తెలుగుదేశం' నినాదం తప్ప వేరే మాట వినిపించని గొంతుక ఉండే కార్యకర్తలు ఉన్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశమన్నారు. భీమవరం మండల అధ్యక్ష కార్యదర్శులు కొయ్యగడ్డ గణపతి, కోళ్ల సీతారామ్ మాట్లాడుతూ రైతన్నల కన్నీరు తుడిచి, వెన్నంటే ఉన్న జెండా, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాజకీయానికి అర్థం మార్చిన జెండా, భవిష్యత్తుకు అండగా నిలిచే పాలసీలు తెచ్చిన జెండా పసుపు జెండా అని అన్నారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు ఉప్పులూరి చంద్రశేఖర్ పామర్తి వెంకటరామయ్య ఎండి షబీనా చెరుకుపల్లి సంతోష్ కుమార్ తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల నాగబాబు జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు మాదాసు కనకదుర్గ తెలియోత పట్టణ అధ్యక్షుడు వల్గాని రమేష్ ఉపాధ్యక్షుడు చెరుకు తిరుపతిరావు టిడిపి నాయకులు ఎద్దు ఏసుపాదం చల్లబోయిన సుబ్బారావు పాల శ్రీరామదాసు సతివాడ శ్రీనివాస్ అంజిరాజు ధర్మవరపు ప్రసాద్ వేగేశ్న సుబ్బరాజు అల్లూరి సుబ్రహ్మణ్యరాజు ములుగుర్తి శ్రీనివాస్ మలుగుర్తి శివాని నేదునూరి గంగాధర్ తిలక్ యలమంచిలి శ్రీనివాస్ జవ్వాది గణేష్ భీమవరం మండల మరియు పట్టణ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు అనుబంధ సంస్థల కమిటీల నాయకులు గ్రామ,వార్డు, పట్టణ, మండల పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డిప్యూటీ స్పీకర్ రఘురామ పై దాడికి యత్నం..!

## సొంత అడ్డాలోనే రాడ్లు, మేకులతో..!

## జన సైనికులపై దాడికి పాల్పడిన ప్రత్యర్థి వర్గం...



**విజేత భీమవరం :** ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణం రాజు శుక్రవారం దాడి నుంచి తృటిలో తప్పించుకున్నాడు. తన సొంత నియోజకవర్గం ఉండి పరిధిలో ఉన్న ఆకివీడు రామాల యానికి వెళ్లిన సందర్భంగా ఈ దాడి జరిగింది. రఘురామతో పాటు ఉన్న కూటమినేతలకూ,స్థానికులకూ మధ్య జరిగిన వాగ్వాదం దాడుల వరకూ వెళ్లడంతో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. దీంతో పోలీ సులు అప్రమత్తమై పలువురిని అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ఉండి నియోజకవర్గంలో పరిధిలోకి వచ్చే ఆకివీడు పట్టణం పెదపేట రామాల యానికి వెళ్లిన డిప్యూటీ స్పీకర్ రఘురామను ఓ వర్గం అడ్డుకుంది. రామాలయానికి ఆయన వాహనాలు వెళ్లకుండా అడ్డుకోవ డంతో రోడ్డుపైనే అవి నిలిచి పోయాయి. దీంతో రఘురామ కారు దిగి అక్కడికి వెళ్లారు. ఈ రామాల యం విషయంలో కొంతకాలంగా వివాదం నెలకొనడంతో రఘు రామను స్థానికులు అడ్డుకున్నట్లు తెలుస్తోంది. అయితే వాగ్వాదం కాస్తా దాడుల వరకూ వెళ్లడం తో రాడ్లు,మేకులతో కొందరు ఆయనపై దాడి చేసేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. అయితేవిషయం తెలుసుకున్నపోలీసులు,స్థానికులుఆయన అనుచరులు అక్కడి నుంచి రఘురామనుపంపేశారు. అనంతరం రఘు రామపై దాడిని అడ్డుకున్న కూటమి నేతలపై దాడి చేశారు. కూటమి నాయకులపై రాడ్లతో ఓ వర్గం నేతలు దాడి చేయడంతో వారు ఆస్పత్రి పాలయ్యారు. వీరిని అనంతరం ఆస్పత్రికి వెళ్లి రఘురామ పరామర్శించారు. అయితే ఈ ఘటనకు ప్రధాన కారణం రఘు రామరాజు కులాల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం దీనికి ప్రధాన కారణం అని స్థానికుల అభిప్రాయ మని వినికిడి ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. కొంతకాలంగా ఈ రామాలయం విషయంలో స్థానికులతో రఘురామ గొడవ పడుతున్నారు. ఇది కాస్తా ముదిరి ఇవాళ దాడుల వరకూ వెళ్లింది.

# అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు



**విజేత :తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలో యాదగిరిగుట్ట ఫైర్ స్టేషన్ పోలీసు అధికారులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కరుణా నర్సింగ్ హోమ్ లో ప్రమాదాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ స్టేషన్ అధికారి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఫైర్ సిలిండర్ను ఎలా ఉపయోగించాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రమాదాల నుండి ఎలా తప్పించుకోవాలని వివరించారు .ఈ కార్యక్రమంలో ఫైర్ పోలీసులు వి. పాండు, జి..రవి, కె .వినయ్, ఎల్. నరేందర్, కరుణా నర్సింగ్ హోమ్ డైరెక్టర్ లయన్ ఏ. అంబటి చెన్న కిష్టయ్య ,హాస్పిటల్ సిబ్బంది హరిబాబు ప్రజాపతి, తూటి అశోక్, సంతోష్ ,భార్గవి, వాణి ,శ్రావణి, నవ్య పాల్గొన్నారు

# ట్రంప్ పేక మేడ కూలడం ఖాయం.. ఆయన స్వీయ విధ్వంసానికి పాల్పడుతున్నారు

## అమెరికా ఆర్థికవేత్త స్టీవ్ హాంకె తీవ్ర విమర్శలు



ఇతర దేశాలతో వాణిజ్య యుద్ధాన్ని ప్రారంభించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వీయ విధ్వంసానికి పాల్పడుతున్నారని అమెరికన్ ఆర్థికవేత్త, జాన్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ స్టీవ్ హాంకె తెలిపారు. సుంకాలపై ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని పనికిమాలినదిగా ఆయన అభివర్ణించారు. ట్రంప్ లెక్కలన్నీ తప్పుడు తడకలని ఆయన విమర్శించారు. ట్రంప్ కట్టిన పేక మేడ కూలిపోవడం ఖాయమని, సుంకాల కారణంగా ఏర్పడిన ఆర్థిక ప్రకంపనలు ట్రంప్ పేకమేడను కూల్చివేస్తాయని ఆయన తెలిపారు. అమెరికా అధ్యక్షుడు భారత్‌పై విధించిన సుంకాన్ని 50 శాతానికి పెంచిన నేపథ్యంలో ప్రొఫెసర్ హాంక్ ఎన్‌డీటీవీతో ప్రత్యేకంగా మాట్లాడారు. నెపోలియన్ సలహాను పాటించడం అత్యుత్తమని ఆయన అన్నారు. తనను తాను నాశనం చేసుకునే ప్రక్రియలో శత్రువు విషయంలో ఎన్నడూ కల్పించుకోరాదని నెపోలియన్ చెప్పారని, ఇప్పుడు ట్రంప్ తనను తాను నాశనం చేసుకుంటున్నారని తాను భావిస్తున్నానని ప్రొఫెసర్ చెప్పారు. భారత్ విషయానికి వస్తే ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కొద్దికాలం మౌనంగా వేచి ఉండడం మంచిదని సలహా ఇచ్చారు. జీడీపీ కన్నా అధికంగా అమెరికా ప్రభుత్వం ఖర్చు చేస్తున్న కారణంగా భారీ వాణిజ్య లోటును ఎదుర్కొంటుందని ఆయన తెలిపారు.

### అమెరికా భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే

రష్యా, చైనా నుంచి భారత్‌ను దూరం చేసేందుకు దశాబ్దాలుగా అమెరికా చేస్తున్న ప్రయత్నాలను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దెబ్బ తీశారని అమెరికా మాజీ జాతీయ భద్రతా సలహాదారు, ట్రంప్ మాజీ సహాయకుడు జాన్ బోల్టన్ వ్యాఖ్యానించారు. రష్యా చమురును కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై భారీ సుంకాలను విధించడం..

బాధల కడలిలో బ్రాహ్మణ పరిషత్

అగ్రవర్ణంగా పరిగణింపబడే బ్రాహ్మణ కులంలోని పేదలను దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏండ్లకు కేసీఆర్ ప్రభుత్వం ఆదుకున్నది. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను ఏర్పాటుచేసి పేద బ్రాహ్మణ




విద్యార్థులకు, నిరుద్యోగులకు ఆర్థిక సాయం అందించాలని చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది. 2018-2023 వరకు ఏటా రూ.100 కోట్లు మంజూరు చేస్తూ పేద బ్రాహ్మణుల స్థితిగతులు మెరుగుపడటానికి దోహదపడింది. ఇతర వెనుకబడిన తరగతులు, దళితులు, మైనారిటీలకు సాయపడినట్లే పేద బ్రాహ్మణులకు పలు రకాల పథకాలను అమలుచేసి వారి చీకటి బతుకుల్లో వెలుగులు నింపే ప్రయత్నం చేసింది. వాటిలో విదేశీ విద్య కోసం అమలు చేసిన వివేకానంద ఓవర్సీస్ స్కీం ముఖ్యమైనది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉండాలి. సమన్యాయం పాటించాలి. కుల ద్వేషం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధం. కానీ, ప్రస్తుత అధికార పార్టీ నేతలు మాత్రం అందరి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని వేదికల మీద చెవులు కోసిన మేకలా అరిచి మరి ఉపన్యసిస్తూ అగ్ర వర్ణ పేదలను మాటలతో మభ్యపెడుతున్నారు. ఒక్క పైసా, అదీ ఎడమచేతితో కూడా విదిలించడం లేదు. పేపర్లలో 'అన్ని కోట్లు ఇచ్చాం, ఇన్ని కోట్లిచ్చాం' అని గొప్పగా చెబుతూ ప్రచారం చేసుకుంటున్నారు. కొట్టి ఏడ్చే వాడితో తిట్టి నవ్వే వాడితో నెగ్గడం కష్టం. ముఖ్యంగా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ విషయంలో అత్యంత ఉదాసీనంగా వ్యవహరిస్తుండటం విచారకరం. ఈ పరిషత్ అమలు చేసే పథకాలను అటక మీదకు ఎక్కిస్తున్నారని వారి వ్యవహారశైలి తెలియజేస్తున్నది. ఉదాహరణకు విదేశీ విద్యా పథకం కింద 2023లోనే మంజూరైన 300 మంది లబ్ధిదారులకు రెండున్నర సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా అందించిన దాఖలా లేదు. ఈ పథకం ప్రకారం ప్రతి విద్యార్థికి నిబంధనల మేరకు రూ.20 లక్షల వరకు ఆర్థిక సాయం చేస్తారు. 2022-23లో అమెరికా తదితర దేశాలకు మాస్టర్ డిగ్రీ చేయడానికి వెళ్లిన విద్యార్థులు బ్యాంకుల్లో రూ.40 లక్షల వరకు లోన్ తీసుకున్నారు. వారి చదువు ముగిసింది. కానీ, దురదృష్టవశాత్తు అమెరికాలో ట్రంప్ విధానాలు విద్యార్థుల భవితవ్యానికి సవాలుగా మారాయి. పార్ట్ టైం జాబులు చేయనీయటం లేదు. దాదాపు 75 శాతం విద్యార్థులు నిరుద్యోగ నిర్వేదంలో ఉన్నారు. మూడు సంవత్సరాల కాలం ముగుస్తుండటంతో హెచ్-1బీ ఆధారిత ఉద్యోగాలు రాక, తీవ్ర నిరాశకు గురవుతున్నారు. అమెరికా ప్రభుత్వ నియమాల ప్రకారం మూడు ప్రయత్నాల్లో కూడా హెచ్-1బీ వీసా రాకపోతే అక్కడ ఉండటానికి వీలుండదు. వారు తిరిగివస్తే అప్పులు తీర్చడం కష్టమవుతుంది. అందువల్ల విద్యార్థులు మరో కోర్సులో చేరుతున్నారు. ఈ విధంగా ఉద్యోగాలు రాక, అప్పులు, ఈఎంఐలు చెల్లించలేక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నరకం అనుభవిస్తున్నారు. కాబట్టి, ఈ లోపు రెండు సంవత్సరాల గ్రేస్ పీరియడ్ ముగియడంతో లోన్ తాలూకు ఈఎంఐలు ప్రారంభమయ్యాయి. దాంతో తల్లిదండ్రులు అతికష్టం మీద కడుతున్నారు. ఈ ఇబ్బందుల గురించి ముఖ్యమంత్రికి కనీసం చీమ కుట్టినట్లు కూడా లేదు. కారణం బ్రాహ్మణులు ధర్నాలు చేయరు, కనీసం గట్టిగా అడగలేరు. గుండెలు మండుతున్నా, తామే కాలిపోతున్నా అంతా విధి లీల అని నిట్టూర్పులు విడిచే లక్షణం కలిగినవారు. వీళ్ల మనస్తత్వం ఎరిగిన హరీశ్‌రావు స్వయంగా చొరవ తీసుకొని ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ప్రతిపక్షాల ఒత్తిడి భరించలేక 2025 మార్చిలో రూ.100 కోట్లు ఇస్తామని చెప్పి, రూ.50 కోట్లయినా ఇస్తామని మాట మార్చి, రూ.25 కోట్లు కేటాయించి, చివరకు మార్చి 21న రూ.12.5 కోట్లు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు నిధులు విడుదల చేశారు. ఆ నిధులను అందరికీ సమానంగా పంపిణీ చేయాలని వైస్ చైర్మన్ శైలజ రామయ్యర్ నిర్ణయించారు. ప్రతి విద్యార్థికి రూ.4,30,000 అందిస్తామని చెప్పి బ్యాంక్ అకౌంట్ వివరాలు తీసుకున్నారు. ఏప్రిల్ మొదటి వారంలో వేస్తామని హామీ ఇచ్చారు. కానీ, మూడు వారాలు గడిచిపోయాక ఆ నిధులను ఏలికలు తిరిగి వెనక్కి తీసుకోవడం శోచనీయం. ఇటీవల జూన్‌లో రూ.25 కోట్లు నిధులు విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అంతా సంబురాలు జరుపుకొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మనసున్న మారాజు అని కీర్తించారు. రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు ఫొటోలకు అస్మదీయులు క్షీరాభిషేకాలు చేశారు. జూన్ పోయి ఆగస్టులోకి వచ్చేశాం. లబ్ధిదారుల ఖాతాల్లో ఇంతవరకు నగదు జమ కాలేదు. మళ్లీ ఆ ఫండ్స్‌ను వాపస్ తీసుకుంటారేమోనని విద్యార్థులు ఆందోళన పడుతున్నారు. విదేశాల్లో విద్య కోసం వెళ్లిన బ్రాహ్మణ పేద విద్యార్థులకు అక్కడ అంట్లు తోమడానికి కూడా అనుమతి దొరకడం లేదు. అందాల పోటీలకు రూ.250 కోట్లు ఖర్చు పెట్టిన సర్కారు, కనీసం విద్యార్థులకు రూ.25 కోట్లు ఇవ్వడానికి వెనుకాడుతుండటం విచారకరం. అధికార పార్టీ బ్రాహ్మణుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తూ, వారి పట్ల గల కుల ద్వేషాన్ని బహిరంగంగానే వెళ్లగక్కుతున్నది. బ్రాహ్మణులు కూడా సమాజంలో ఒక భాగమని పాలకులు గ్రహిస్తే మంచిది. బ్రాహ్మణులే కాదు, కులాలన్నిటి పట్ల ప్రభుత్వం సమన్యాయం పాటించాలి.

# బీసీలపై కపట ప్రేమ



రాష్ట్రంలో గత కొంతకాలంగా బీసీ రిజర్వేషన్ల అంశంపై రగడ కొనసాగుతున్నది. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు పరస్పరం నెపాలను మోపుకొంటున్నాయి. కులగణన మొదలు అసెంబ్లీలో బిల్లుల ఆమోదం.. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన బంద్ ఫర్ జస్టిస్ వరకూ ఇదే వరుస. ఇక్కడే అసలు ప్రశ్న ఎదురవుతున్నది. దేశాన్ని 75 ఏండ్లుగా పాలించింది ఆ రెండు పార్టీలే. మరెందుకు ఇప్పటివరకు వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు కల్పించలేదు? ఆ ప్రయత్నం చేయలేదు? అందుకు కారణం సుస్పష్టం. బీసీలపై ఈ రెండు పార్టీలదీ కపట ప్రేమనే. ఓటు బ్యాంకు రాజకీయమే. ఇప్పుడూ పరస్పరం పోటీ పడుతున్నదీ అందుకోసమే తప్ప మరేమీ లేదు. పాలనా విధానాల పరంగా.. వెనుకబడిన వర్గాల ప్రయోజనాలను వ్యతిరేకించడంలో బీజేపీ, కాంగ్రెస్‌లది ఒకే విధానం. పేరుకే వేర్వేరు పార్టీలు కానీ పాలనా రీతులు, ఆచరించే మూల ప్రమాణాలు ఒక్కటే. ఓబీసీలను, ఎస్సీలను, ఎస్టీలను వంచించడంలో ఈ రెండు పార్టీలు దొందూ దొందే. ఒకే కుటిల నీతి. రాజ్యాధికారాన్ని సుస్థిరం చేసుకునే ఎత్తులే తప్ప బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్ని అప్పగించే యోచనే వీటికి లేదనేది స్పష్టం. ఈ రెండు జాతీయ పార్టీలు ఆడుతున్న రాజకీయ క్రీడల్లో పావులుగా మిగులుతున్నది, దశాబ్దాలుగా దగా పడుతున్నది ఓబీసీలే. జాతీయ పార్టీల ఆ విధానాల ఫలితంగా ఓబీసీ వర్గాలు ప్రాంతీయ పార్టీలకు పట్టుకొమ్మలై నిలిచాయి. ఆ ప్రాంతీయ పార్టీలు సైతం ఓబీసీ వర్గాలకు పెద్దపీట వేశాయి. దేశంలో ఓబీసీ వర్గాలు ఎంతో కొంత రాజకీయ అవకాశాలను పొందాయంటే అది ప్రాంతీయ పార్టీల నాయకత్వంలోనే. ఇకనైనా బీసీ సంఘాలు సత్యాన్ని గ్రహించాలి. జాతీయ పార్టీలతో అంటకాగడం మానాలి. బెల్లం మాటలకే జబ్బలు చరచుకోవడం మాని వాస్తవ దృష్టితో ముందుకుసాగాలి. భావితరాలకు వాటిల్లబోయే ప్రమాదాన్ని గుర్తెరగాలి. అంతఃకలహాలతో చీలిపోక ఏకతాటిపై నిలబడాలి. అంతేకాదు, భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవాలి. అవకాశాలను అందివ్వగల, అభ్యున్నతికి బాటలు వేస్తున్న, హక్కుల సాధనకు బీసీలకు బాసటగా నిలుస్తున్న, గొంతు కలుపుతున్న నూతన శక్తులతో ఏకం కావాలె. బీసీ హక్కులకు స్పష్టమైన హామీనిచ్చే ప్రజాస్వామిక, ప్రగతిశీలక పార్టీల వెంట నడవాలి. అది ఓబీసీ వర్గాలకు అత్యవసరం. జాతీయ పార్టీల వంచనను ఢీకొట్టే పాశుపతాస్త్రం. అదే దశాబ్దాల ఆకాంక్షల సాకారానికి అనుసరణీయ మార్గం.

## ఎస్వీ యూనివర్సిటీలో చిరుత సంచారం..
## విద్యార్థులు అప్రమత్తంగా ఉండండి



తిరుపతి ఘాట్ రోడ్డు మార్గంలో, మెట్ల మార్గంలో అడవి జంతువులు కనిపించడం చూశాం. కానీ, ఈసారి శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ ఆవరణలో చిరుతపులి ప్రత్యక్షమైంది. శుక్రవారం సాయత్రం ప్రాంగణంలోని భవన నిర్మాణ ప్రాంతంలో కుక్కను చిరుత తరుముతున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. యూనివర్సిటీ ప్రాంగణంలోకి చిరుత రావడంతో విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. దాంతో, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని వర్సిటీ అధికారులు ఆదేశించారు. బ్లాక్‌ల నుంచి విద్యార్థులెవరూ బయట ఒంటరిగా తిరగవద్దని హెచ్చరించారు. ఒకవేళ బయటకు రావాల్సి వస్తే శబ్దం చేస్తూ వెళ్లాలని సూచించారు.

## కార్తీక పౌర్ణమి రోజున ఆంక్షలు..
## నిరాశలో వెనుదిరిగిన భక్తులు



హిందూ మహిళలకు పవిత్రమైన పూజల్లో ఒకటైన కార్తిక పౌర్ణమి రోజున పోలీసులు ఆంక్షలువిధించడంతో భక్తులు నిరాశకు గురయ్యారు. ప్రతియేట వేలాదిమంది ప్రజలు కార్తికపౌర్ణమి రోజున ఏపీలోని బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్‌లో సముద్ర స్నానాల కోసం భక్తులు తరలివస్తారు. ఈసారి మాత్రం పోలీసులు ఆంక్షలతో వారిని అడ్డుకున్నారు. ఇటీవల మొంథా తుపాన్ కారణంగా సముద్ర తీరాల ప్రాంతాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. వాటిలో తీర ప్రాంత గ్రామాలు, లంకల్లోకి నీరు చొచ్చుకురావడం, సముద్రపు ఒడ్డున ప్రమాదకర గోతులు ఏర్పడడంతో అధికారులు ముందస్తుగా బీచ్‌ను మూసి వేశారు. బుధవారం ఉదయం బీచ్‌కు వచ్చేందుకు యత్నించిన భక్తులను పోలీసులు అడ్డుకుని తిరిగి వెనక్కి పంపించి వేశారు. స ముద్రపు ఒడ్డున గోతులు ఏర్పడడంతో ప్రమాదాలకు ముప్పు ఉంటుందని భక్తులకు పోలీసులు వివరించారు. బాపట్ల జిల్లాలోని రామాపురం, ఓడరేవు, సూర్యలంక, పాండురంగాపురం బీచ్‌లలోకి భక్తులు, యాత్రికులు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు.

## అమరావతి నిర్మాణానికి మరో
## 32,500 కోట్ల అప్పు చేస్తున్న ఏపీ ప్రభుత్వం..



ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంపై చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తిగా దృష్టి సారించింది. రాజధాని ప్రాంత నిర్మాణం కోసం రూ.32,500 కోట్ల రుణం తీసుకోవాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. వీటిలో వరల్డ్ బ్యాంక్-ఏడీబీ నుంచి రూ.14వేల కోట్లను రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) రుణంగా తీసుకోనుంది. నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ నుంచి రూ.10 వేల కోట్లు, నాబార్డు నుంచి రూ.7 వేల కోట్లను రుణం తీసుకోనుంది. ఇదిలా ఉంటే ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఏపీపీఎఫ్‌సీ) నుంచి రూ.1500 కోట్ల రుణానికి సంబంధించి ఇప్పటికే సీఆర్‌డీఏ ఒప్పందం చేసుకుంది. మిగతా సంస్థలతోనూ సంప్రదింపులు జరపగా, రుణం మంజూరుకు అంగీకారం తెలిపినట్లు సమాచారం. కాగా, అమరావతి అభివృద్ధి కోసం సీఆర్‌డీఏ ఇప్పటికే వరల్డ్ బ్యాంక్, ఏడీబీల నుంచి రూ.15 వేల కోట్లు, హడ్కోనుంచి 11 వేల కోట్లు కలిపి మొత్తంగా రూ.26 వేల కోట్ల రుణం తీసుకుంది.

# ప్రో బయోటిక్ ఆహారాలు అంటే ఏమిటి..?
# వీటి వల్ల మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయి..?



మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవ్వాలన్నా, జీర్ణ సమస్యలు లేకుండా ఉండాలన్నా జీర్ణ వ్యవస్థ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా లేకపోతే కేవలం జీర్ణ సమస్యలు మాత్రమే కాకుండా పలు ఇతర వ్యాధులు కూడా వస్తాయి. మనం తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అవకపోతే అజీర్తి వస్తుంది. అంతేకాకుండా ఆహారం కొవ్వుగా మారి పేరుకుపోతుంది. దీంతో అధిక బరువు పెరుగుతారు. ఇలా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం ఇతర వ్యాధుల వ్యాప్తికి కూడా అనుసంధానమై ఉంటుంది. కనుక జీర్ణ వ్యవస్థను ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంచుకునే ప్రయత్నం చేయాలి. అయితే అందుకు మంచి బ్యాక్టీరియా ఎంతో మేలు చేస్తుంది. మన జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియా, చెడు బ్యాక్టీరియా రెండూ ఉంటాయి. కానీ మనం తినే పలు ఆహారాల వల్ల వీటి స్థాయిలు మారుతాయి. ఈ క్రమంలోనే చెడు బ్యాక్టీరియా తగ్గాలన్నా, మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందాలన్నా పలు ఆహారాలను మనం రోజూ తీసుకోవాల్సి ఉంటుంది.

### ప్రో బయోటిక్ ఆహారాలు ఇవే..

పాలు లేదా పాల ఉత్పత్తులను ప్రో బయోటిక్ ఫుడ్స్‌గా చెబుతారు. వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేయవచ్చు. రోజూ భోజనం చివర్లో పెరుగు తింటుండాలి. లేదా మజ్జిగను సైతం తాగవచ్చు. అలాగే రోజూ రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలను తాగాలి. ఉదయం పరగడుపునే ఒక టీస్పూన్ నెయ్యిని తినాలి. ఈ విధంగా ఆయా ఆహారాలను తీసుకుంటుంటే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీంతో జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే పులిసిన ఆహారాలను తీసుకుంటున్నా ఉపయోగం ఉంటుంది. ముఖ్యంగా ఇడ్లీలు, దోశలకు పెట్టే పిండి పులిసేలా చూడాలి. అలాంటి పిండితో తయారు చేసిన ఆహారాలను తింటున్నా కూడా మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేయవచ్చు. అలాగే సోయా ఉత్పత్తులు, ఊరగాయలు, కొంబుచా టీ వంటి ఆహారాలను రోజూ తీసుకుంటున్నా కూడా మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తుంది.

### రోగ నిరోధక వ్యవస్థకు..

మంచి బ్యాక్టీరియాను వృద్ధి చెందించే ఆహారాలను ప్రో బయోటిక్ ఫుడ్స్‌గా పిలుస్తారు. ఇవి కేవలం జీర్ణ వ్యవస్థకు మాత్రమే కాకుండా ఇతర అవయవాలకు కూడా లాభాలను అందిస్తాయి. ప్రో బయోటిక్ ఆహారాలను తింటుంటే అధిక బరువును చాలా సులభంగా తగ్గించుకోవచ్చు. అలాగే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల పేగులు ఆరోగ్యంగా ఉంటాయి. జీర్ణ వ్యవస్థలో ఉండే అల్సర్లు నయం అవుతాయి. కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. పేగులకు ఉండే ఇన్‌ఫెక్షన్లను సైతం తగ్గించుకోవచ్చు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఈ ఆహారాలను రోజూ తీసుకుంటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది.

### పోషకాల శోషణకు..

ప్రో బయోటిక్ ఆహారాలను తీసుకోవడం వల్ల హెచ్ఐవీ పాజిటివ్ ఉన్న వారిలో మంటను తగ్గించుకోవచ్చు. రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చు. ఈ విషయాలను సైంటిస్టులు ఒక అధ్యయనంలో వెల్లడించారు. ప్రో బయోటిక్ ఆహారాలను తీసుకోవడం వల్ల అంటు వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. రోగాల నుంచి త్వరగా కోలుకుంటారు. ఇన్‌ఫెక్షన్లు త్వరగా తగ్గుతాయి. మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ముఖ్యంగా విటమిన్ ఇ, ఐరన్, సెలీనియం వంటి పోషకాలను శరీరం సరిగ్గా గ్రహిస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. ఇలా ప్రో బయోటిక్ ఆహారాలు మనకు ఎంతో మేలు చేస్తాయి. కనుక వీటిని రోజూ తీసుకోవాల్సి ఉంటుంది.

# తేనెను పలు ఇంటి చిట్కాల్లో ఇలా ఉపయోగించండి..
# మీ ముఖ సౌందర్యం పెరుగుతుంది..!



తేనెను మనం తరచూ ఉపయోగిస్తూనే ఉంటాం. దీన్ని పలు రకాల పానీయాల్లో కలిపి సేవిస్తుంటారు. కొందరు తేనెను నేరుగా తింటుంటారు కూడా. ఆయుర్వేద ప్రకారం తేనె అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. ఇది మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. తేనెను రోజూ తీసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. పలు వ్యాధులకు తేనె ఔషధంగా పనిచేస్తుంది. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల తేనె మనకు అనేక లాభాలను అందిస్తుంది. అయితే తేనె వల్ల వ్యాధులు నయం అవడమే కాదు, చర్మ సౌందర్యం కూడా మెరుగు పడుతుంది. చర్మానికి సంబంధించి మనకు కలిగే అనేక రకాల సమస్యలను, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో తేనె పనిచేస్తుంది. ఇందుకు గాను పలు పదార్థాలతో కలిపి తేనెను పలు ఇంటి చిట్కాల్లో ఉపయోగించాల్సి ఉంటుంది. దీంతో చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

### తేనె, ఆలివ్ ఆయిల్..

ఒక టీస్పూన్ తేనెను తీసుకుని ముఖానికి రాసి 30 నిమిషాల పాటు అలాగే ఉంచి తరువాత గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. రోజూ ఇలా చేయడం వల్ల ముఖం కాంతివంతంగా మారుతుంది. ముఖంపై ఉండే మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. వృద్ధాప్య ఛాయలు తొలగిపోతాయి. యవ్వనంగా కనిపిస్తారు. అలాగే ఒక టేబుల్ స్పూన్ మజ్జిగ, ఒక టీస్పూన్ తేనె, ఒక గుడ్డు పచ్చ సొన కలిపి మిశ్రమంగా చేసి దాన్ని ముఖానికి రాయాలి. 20 నిమిషాల తరువాత కడిగేయాలి. వారంలో 2-3 సార్లు ఇలా చేస్తుండాలి. దీని వల్ల కూడా ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ చిట్కాను పాటిస్తుంటే ముఖ సౌందర్యం పెరుగుతుంది. చర్మం కాంతివంతంగా కనిపిస్తుంది. అదేవిధంగా కొద్దిగా తేనె, ఆలివ్ నూనెలను తీసుకుని కలిపి మిశ్రమంగా చేయాలి. దాన్ని ముఖానికి రాసి కొంత సేపటి తరువాత గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుండడం వల్ల ముఖంపై ఉండే మొటిమలు, ముడతలు తగ్గి ముఖం ప్రకాశిస్తుంది.

### బాదంపప్పు పొడితో..

రెండు టేబుల్ స్పూన్ల బాదం పప్పు పొడి, అంతే మోతాదులో తేనెలను కలిపి మిశ్రమంగా చేసి ముఖంపై రాయాలి. తరువాత కొంత సేపు ఆగి గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా చేస్తుండడం వల్ల ముఖంపై ఉండే మృతకణాలు పోతాయి. చర్మానికి తేమ లభిస్తుంది. పొడి చర్మం ఉన్నవారికి ఇది మేలు చేస్తుంది. చర్మం తేమగా మారి కాంతివంతంగా ఉంటుంది. అదేవిధంగా ఒక టీస్పూన్ తేనె, ఒక టీస్పూన్ ఆలివ్ ఆయిల్, నిమ్మరసంలను కలిపి ముఖంపై రాయాలి. 20 నిమిషాల తరువాత కడిగేయాలి. తరచూ ఇలా చేస్తుంటే చర్మం మృదువుగా, తేమగా మారుతుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. అదేవిధంగా ఒక టేబుల్ స్పూన్ తేనె, పావు టీస్పూన్ పసుపు, అర టీస్పూన్ పెరుగును తీసుకుని కలిపి ముఖానికి రాయాలి. 15 నిమిషాల పాటు ఉంచాక కడిగేయాలి. ఈ చిట్కాను తరచూ పాటిస్తుంటే ముఖంపై ఉండే ఎరుపుదనం పోతుంది. ఎండ వల్ల కందిపోయిన చర్మం తిరిగి సాధారణ స్థితికి వస్తుంది. మొటిమలు తగ్గిపోతాయి.

### తేనె, నిమ్మరసం..

తేనె, ఓట్స్‌ను ఉపయోగించి కూడా ముఖ సౌందర్యాన్ని పెంచుకోవచ్చు. ఇందుకు గాను ఒక టేబుల్ స్పూన్ తేనె తీసుకుని అందులో అంతే మోతాదులో ఓట్స్ పొడి, 1 టీస్పూన్ నీళ్లు లేదా పాలను వేసి కలిపి మెత్తని పేస్ట్‌లా తయారు చేయాలి. దీన్ని ముఖానికి రాసి 10 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఈ చిట్కా వల్ల ముఖంపై ఉండే మృత చర్మ కణాలు తొలగిపోతాయి. అతిగా ఉండే నూనె తొలగిపోతుంది. జిడ్డు చర్మం ఉన్నవారికి ఈ చిట్కా మేలు చేస్తుంది. ముఖం కాంతివంతంగా మారుతుంది. అదేవిధంగా ఒక టీస్పూన్ తేనె, అర టీస్పూన్ నిమ్మరసం తీసుకుని కలిపి మిశ్రమంగా చేసి దాన్ని ముఖానికి రాయాలి. 10 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఈ చిట్కా వల్ల ముఖానికి తేమ లభిస్తుంది. చర్మం మృదువుగా మారి కాంతివంతంగా కనిపిస్తుంది. ఇలా తేనెతో పలు చిట్కాలను పాటించడం వల్ల ముఖ సౌందర్యాన్ని సులభంగా పెంచుకోవచ్చు.

# ఏడేండ్ల పోరాట ఫలితం



ఇద్దరికి మించి పిల్లలుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధనను ఎత్తివేస్తూ గత నెల 23న రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ ఆమోదించడం హర్షణీయం. రాష్ట్రంలో స్థానికసంస్థల ఎన్నికల్లో పోటీచేసే వారికి ఇద్దరు పిల్లల నిబంధన సెక్షన్: 21/3. చట్టం, 1995, మే 31 (2018)ను రద్దు కోసం ఏడేండ్లుగా పోరాటం చేస్తున్నాను. నా ఏడేండ్ల పోరాటం ఇన్నాళ్లకు విజయం సాధించినందుకు ఆనందంగా ఉన్నది. ఇద్దరికి మించి పిల్లలున్న నిబంధన అమలులోకి వచ్చిన తర్వాత నా లాంటి ఇద్దరికంటే ఎక్కువ పిల్లలున్న తల్లిదండ్రులకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది. దీంతో పలు రాజకీయ పార్టీలలో మేం కార్యకర్తలుగానే మిగిలిపోయాం. ఇంకో విచిత్రమేమంటే.. రాష్ట్రంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ, రాజ్యసభ సభ్యులకు, మంత్రులకు, ముఖ్యమంత్రి, గవర్నర్ లాంటి చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించే, పదవులు అనుభవించే వీళ్లకు జనాభాను నియంత్రించవలసిన అవసరం లేదట. ఎంతమంది పిల్లలున్నా వీరు ఎన్నికల్లో యథేచ్ఛగా పోటీ చేయవచ్చు, పదవులు అనుభవించవచ్చుట. ఈ చట్టాన్ని నాటి పాలకులు తమకు చుట్టంగా మార్చుకున్నారు. కానీ, ఎలాంటి చట్టాలు చేసే అవకాశం లేని వార్డుమెంబర్లు, సర్పంచ్‌లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, నీటి తీరువా, డైరెక్టర్, చైర్మన్ పదవులకు పోటీ చేసేవారు మాత్రమే రాష్ట్ర జనాభాను తగ్గించాలంటూ దురుద్దేశంతో దుర్మార్గపు జీవో జారీచేయటం విడ్డూరం. ఈ జీవో కారణంగా ఎంతోమంది యువతీ యువకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే అర్హతను కోల్పోయారు. పోటీచేయడం కోసం రేషన్‌కార్డ్‌లో ముగ్గురు పిల్లలు కలిగినా ఇద్దరే పిల్లలున్నారని చెప్పి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసినవారు కోకొల్లలు. మూడోసారి భార్య గర్భం దాల్చితే అబార్షన్లు చేయించినోళ్లూ ఉన్నారు. మూడో సంతానాన్ని అమ్ముకున్నోళ్లూ ఉన్నారు. ఇంకొందరు ఇద్దరు పిల్లల తర్వాత కు.ని. ఆపరేషన్లు చేయించుకున్నోళ్లూ ఉన్నారు. అలా కు.ని. చేయించుకున్న వాళ్లు తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటాలు చేసినవారే. వారు గ్రామాల్లో పోటీచేస్తే సునాయాసంగా గెలిచే సత్తా ఉన్నప్పటికీ పిల్లల నిబంధన ఉండటంతో ప్రజాప్రతినిధులు అయ్యే అవకాశాన్ని వాళ్లు కోల్పోయారు. నేనే కాదు, నాతో పాటు చాలామందే రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే అవకాశాన్ని కోల్పోయారు. మా లాంటి దౌర్భాగ్య స్థితి రాబోవు తరాలవారికి రాకూడదనే ఉద్దేశంతోనే నేను స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే అవకాశాన్ని కల్పించాలని పోరాడాను. ఇద్దరు పిల్లల నిబంధనను ఖండించాను. రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని ఎత్తివేయాలని పోరాడాను.

## వాహనదారులకు సూపర్ గుడ్ న్యూస్.. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే ఛాన్స్




ఒకవైపు మిడిల్ ఈస్ట్ వార్, మరోవైపు ఫ్యూయల్, గ్యాస్ కొరతతో సతమతవుతున్న జనాలకు ఊరటనిచ్చింది కేంద్రం. సామాన్యులకు ఉపశమనం కలిగిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని రూ. 10 తగ్గించగా, డీజిల్‌పై సుంకాన్ని పూర్తిగా సున్నాకు చేరుస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఆ వివరాలు ఇక్కడ చూడండి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఇంధన సంక్షోభం, పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ప్రభుత్వం వాహనదారులకు భారీ ఊరటనిచ్చే వార్తను ప్రకటించింది. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని భారీగా తగ్గిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం ప్రకారం, పెట్రోల్‌పై లీటరుకు రూ. 10 ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించారు. దీనితో పెట్రోల్‌పై గతంలో ఉన్న రూ. 13 సుంకం ఇప్పుడు రూ. 3కి చేరింది. అలాగే, డీజిల్‌పై గతంలో ఉన్న రూ. 10 ఎక్సైజ్ సుంకాన్ని పూర్తిగా రద్దు చేస్తూ, దానిని సున్నాకు తగ్గించారు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని సమాచారం. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా ప్రపంచ ముడిచమురు సరఫరాలో ఐదో వంతు వాటా కలిగిన స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్‌పై ఇరాన్ ఆంక్షలు విధించడంతో ముడిచమురు ధరలు ఆకాశాన్ని తాకాయి. ఈ యుద్ధానికి ముందు భారత్ తన చమురు అవసరాల్లో 12 నుంచి 15 శాతం వరకు ఈ మార్గం ద్వారానే దిగుమతి చేసుకునేది. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరుగుతున్నప్పటికీ, దేశీయంగా సామాన్యులపై ఆ భారం పడకుండా ఉండాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఎక్సైజ్ సుంకం తగ్గింపు వల్ల నిత్యావసర వస్తువుల రవాణా ఖర్చులు తగ్గి, ద్రవ్యోల్బణం నియంత్రణలోకి వచ్చే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.

## ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ఖరీదు మరీ చీప్.. మైలేజీ అదుర్స్.. సింగిల్ ఛార్జ్‌తో 120 కి.మీ..!



హర్యానా కేంద్రంగా పనిచేస్తున్న జాలియో ఇ-మొబిలిటీ అతి తక్కువ కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాల్లో ఈ సంస్థకు 350కి పైగా షోరూమ్‌లు ఉన్నాయి. దాదాపు 2 లక్షల మంది సంతృప్త వినియోగదారులతో ఈ కంపెనీ ఎలక్ట్రిక్.. జాలియో ఇ-మొబిలిటీ తన పాపులర్ ఎలక్ట్రిక్ స్కూటర్ ఎక్స్-మెన్ం (శ-వీవఅం) యొక్క 2026 ఎడిషన్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. తక్కువ వేగంతో ప్రయాణించే ఈ స్కూటర్ గురించి మరిన్ని ఆసక్తికరమైన విశేషాలు మీకోసం.

**ధర, డిజైన్:**

భారత మార్కెట్లో ఈ కొత్త మోడల్ ధరను రూ. 60,000గా నిర్ణయించారు. ఇది సరికొత్త లుక్‌తో పాటు నలుపు, తెలుపు, నీలం, బూడిద రంగుల్లో వినియోగదారులకు అందుబాటులో ఉంది. ఈ 2026 వేరియంట్‌లో ప్రధానంగా డిజైన్ పరంగా చిన్న మార్పులు చేయడంతో పాటు, వెనుక చక్రాన్ని మరింత పెద్దదిగా రూపొందించారు.

**ముఖ్యమైన ఫీచర్లు ఇవే:**

రేంజ్, స్పీడ్: ఈ స్కూటర్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 120 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుంది. దీని గరిష్ట వేగం గంటకు 25 కి.మీ. మాత్రమే.

లైసెన్స్ అవసరం లేదు: ఇది లో-స్పీడ్ కేటగిరీ కిందకు వస్తుంది. అందుకే దీనిని నడపడానికి డ్రైవింగ్ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ అవసరం లేదు.

బ్యాటరీ ఆప్షన్స్: ఇందులో 60/72V BLDC హబ్ మోటార్ ఉంది. వినియోగదారులు తమ అవసరాన్ని బట్టి లిథియం లేదా లెడ్-యాసిడ్ బ్యాటరీని ఎంచుకోవచ్చు.

లిథియం బ్యాటరీ 4-5 గంటల్లో ఛార్జ్ అవుతుంది.

లెడ్-యాసిడ్ బ్యాటరీకి 8-10 గంటల సమయం పడుతుంది.

చక్రాల మార్పు: పాత మోడల్‌లో ఉన్న 10-అంగుళాల వెనుక చక్రం స్థానంలో, ఇప్పుడు 12-అంగుళాల పెద్ద చక్రాన్ని అమర్చారు. ఇది ప్రయాణాన్ని మరింత సుఖమయం చేస్తుంది.

టెక్నాలజీ, సేఫ్టీ:

ఈ స్కూటర్ కేవలం చూడటానికే కాదు, ఫీచర్ల పరంగా కూడా అదరగొడుతోంది:

బ్రేకింగ్: ముందు డిస్క్ బ్రేక్, వెనుక డ్రమ్ బ్రేక్ సిస్టమ్.

లోడింగ్: 80 కిలోల బరువున్న ఈ స్కూటర్, 180 కిలోల వరకు బరువును మోయగలదు.

స్మార్ట్ ఫీచర్లు: రివర్స్ గేర్, డిజిటల్ డిస్‌ప్లే, యాంటీ-థెఫ్ట్ అలారం, ఖుదీ ఛార్జింగ్ పోర్ట్, సెంట్రల్ లాకింగ్ మరియు ఆటో రిపేర్ స్విచ్ వంటి ఆధునిక ఫీచర్లు ఇందులో ఉన్నాయి.

వారంటీ: స్కూటర్‌పై 2 ఏళ్లు, బ్యాటరీపై 1 ఏడాది వారంటీని కంపెనీ అందిస్తోంది.

**జాలియో నెట్‌వర్క్:**

హర్యానా కేంద్రంగా పనిచేస్తున్న జాలియో ఇ-మొబిలిటీ అతి తక్కువ కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాల్లో ఈ సంస్థకు 350కి పైగా షోరూమ్‌లు ఉన్నాయి. దాదాపు 2 లక్షల మంది సంతృప్త వినియోగదారులతో ఈ కంపెనీ ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో దూసుకుపోతోంది.

## ఫారం 16కి గుడ్‌బై.. దాని స్థానంలో వచ్చిన ఫారం 130 గురించి ఈ విషయాలు తెలుసుకోండి!




2026 ఏప్రిల్ 1 నుండి ఫారం 16 స్థానంలో ఫారం 130 అమలులోకి వస్తుంది. ఇది ఆదాయపు పన్ను రిటర్న్‌లకు అవసరమైన ఎణూ రుజువు. ఫారం 16 కన్నా విస్తృతంగా, సీనియర్ సిటిజన్ల వడ్డీ ఆదాయాన్ని కూడా ఇది కవర్ చేస్తుంది. మూడు భాగాలతో కూడిన ఈ ఫారం TRACES పోర్టల్ నుండి మాత్రమే డౌన్‌లోడ్ చేయాలి. 2026 ఏప్రిల్ 1 నుండి ఆదాయపు పన్ను వ్యవస్థలో కీలక మార్పు చోటుచేసుకోనుంది. ఇప్పటివరకు జీతభత్యాలు పొందే ఉద్యోగులు ఆధారపడుతున్న ఫారం 16 స్థానంలో, కొత్తగా ఫారం 130 అమలులోకి రానుంది. ఇది కేవలం పేరు మార్పు మాత్రమే కాకుండా, మరింత విస్తృతమైన, పారదర్శకమైన పన్ను వివరాలను అందించే విధంగా రూపొందించబడింది. ఫారం 130 మీ ఆదాయం నుండి కట్ చేసిన ఎణూకు అధికారిక రుజువుగా పనిచేస్తుంది. ఉద్యోగులు, పింఛనుదారులు తమ ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు సమయంలో ఈ పత్రాన్ని ఉపయోగించాల్సి ఉంటుంది. ఫారం 16తో పోలిస్తే, ఫారం 130లో వివరాలు మరింత విస్తృతంగా ఉంటాయి. జీతం మాత్రమే కాకుండా, కొంతమంది సీనియర్ సిటిజన్ల వడ్డీ ఆదాయాన్ని కూడా ఇందులో చేర్చడం ప్రత్యేకత. దీంతో పన్ను లెక్కలు మరింత స్పష్టంగా కనిపిస్తాయి. ఈ ఫారం 130లో మొత్తం 3 భాగాలు ఉంటాయి.

పార్ట్ ూ: యజమాని/బ్యాంక్ వివరాలు, పన్ను చెల్లింపుదారుని ప్రాథమిక సమాచారం

పార్ట్ దీ: మొత్తం ఆదాయం, కట్ చేసిన పన్ను సంగ్రహం

పార్ట్ జ: పూర్తి లెక్కలుమినహాయింపులు, తగ్గింపులు, తుది పన్ను బాధ్యత

ఫారం 130ను సాధారణంగా తయారు చేయలేరు. ఇది తప్పనిసరిగా ఎ=ూజజూ ౕశీఞ్తీ ద్వారా డౌన్‌లోడ్ చేయాలి. డిజిటల్ లేదా భౌతిక సంతకంతో జారీ చేసిన పత్రాలకే చెల్లుబాటు ఉంటుంది.

## గోల్డ్‌లోన్ తీసుకుంటున్నారా? ఈ 5 విషయాలు తప్పక తెలుసుకోండి.. లేదంటే తిప్పలు







భారతదేశంలో బంగారం కేవలం ఒక ఆభరణం మాత్రమే కాదు, అది ఒక సురక్షితమైన ఆస్తిగా పరిగణించబడుతుంది. ఇది కష్టకాలంలో ఆదుకునే ఆపద్బాంధవుడు వంటిది. మనం ఎంత పక్కాగా ఆర్థిక ప్రణాళికలు వేసుకున్నా, అప్పుడప్పుడు అకస్మాత్తుగా డబ్బు అవసరం అవుతుంది. అటువంటి అత్యవసర సమయాల్లో, మన దగ్గర ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి రుణం తీసుకోవడం సులభమైన, సురక్షితమైన మార్గం. అయితే ఇలా లోన్ తీసుకునేప్పుడు కొన్ని విషయాలు గమనించకపోవడం వల్ల కస్టమర్‌లు ఎక్కువ వడ్డీని చెల్లించాల్సి వస్తుంది. కాబట్టి పర్సనల్ లోన్ కంటే తక్కువ వడ్డీకే లభించే ఈ బంగారు రుణాన్ని మరింత లాభదాయకంగా ఎలా పొందాలో ఇక్కడ తెలుసుకోండి

బ్యాంకులు వర్సెస్ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు : ఒక వేళ మీరు గోల్డ్ లోన్ తీసుకోవాలని అనుకుంటే ముందుగా ఎక్కడ వడ్డీ రేటు తక్కువగా ఉందో తెలుసుకోవడం చాలా ముఖ్యం. బ్యాంకులలో బంగారు రుణాలపై వడ్డీ రేటు కొద్దిగా తక్కువగా ఉంటుంది. కానీ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలు అధిక వడ్డీ రేట్లను వసూలు చేస్తాయి. ఆర్థిక సంస్థలలో రుణ మొత్తం త్వరగా మంజూరైనప్పటికీ, మీరు తక్కువ వడ్డీ రేట్ల ప్రయోజనాన్ని పొందాలనుకుంటే బ్యాంకులను సంప్రదించడం మంచిది.

**1 / 5**

తిరిగి చెల్లించే కాలపరిమితి: మీరు తీసుకున్న రుణాన్ని నిర్ణీత కాలంలోగా తిరిగి చెల్లించకపోతే, సదరు సంస్థ మీ బంగారాన్ని వేలం వేసే అవకాశం ఉంది. బ్యాంకులు సాధారణంగా 3 నెలల నుండి 3 సంవత్సరాల వరకు కాలపరిమితిని ఇస్తాయి. కాబట్టి, మీ ఆర్థిక పరిస్థితిని బట్టి సరైన కాలపరిమితిని ఎంచుకోవడం మంచిది.

**2 / 5**

బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు: మీరు తాకట్టు పెట్టే బంగారం ప్రస్తుత మార్కెట్ ధర ఆధారంగా మీకు రుణం లభిస్తుంది. అయితే, రుణం తీసుకున్న తర్వాత మార్కెట్లో బంగారం ధరలు అకస్మాత్తుగా భారీగా తగ్గితే, అదనపు బంగారాన్ని తాకట్టు పెట్టమని లేదా కొంత నగదు చెల్లించమని బ్యాంకులు అడిగే అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి.

**3 / 5**

సులభమైన నిబంధనలు: పర్సనల్ లోన్ లేదా ప్రాపర్టీ లోన్‌తో పోలిస్తే బంగారు రుణ నిబంధనలు చాలా సులభం. ఎందుకంటే ఇక్కడ మీ బంగారం హామీగా ఉంటుంది. దీనివల్ల బ్యాంకులు ఎటువంటి రిస్క్ లేకుండా త్వరగా రుణాన్ని మంజూరు చేస్తాయి.

**4 / 5**

సిబిల్ స్కోర్: గోల్డ్ లోన్ తీసుకునే వారకి బెనిఫిట్ ఏమిటంటే..మీకు సిబిల్ స్కోర్ అవసరం లేకుండానే గోల్డ్ లోన్ ఇస్తారు. ఎందుకంటే ఇక్కడ మీ సిబిల్ స్కోర్ ఇక్కడ పరిగణనలోకి తీసుకోరు. మీరు ఇచ్చే బంగారం బరువు, నాణ్యత ఆధారంగానే మీకు లోన్ ఇస్తారు. అందుకే అత్యవసర పరిస్థితుల్లో ఎటువంటి ఇబ్బంది లేకుండా నిమిషాల వ్యవధిలోనే డబ్బు మీ చేతికి రావాలంటే గోల్డ్ ఓ మంచి మార్గం.

## గృహ వినియోగదారులకు కేంద్రం భారీ గుడ్‌న్యూస్.. రూ.500 వరకు ఉచిత గ్యాస్.. సెక్యూరిటీ ఫీజు జీరో...!




దేశవ్యాప్తంగా పీఎన్‌జీ వాడకాన్ని పెంచేందుకు గ్యాస్ కంపెనీలు ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తున్నాయి. కొత్తగా పీఎన్‌జీ కనెక్షన్ తీసుకునే వారికి రూ. 500 విలువైన గ్యాస్ ఉచితంగా లభిస్తుంది. కనెక్షన్ కోసం చెల్లించాల్సిన సెక్యూరిటీ డిపాజిట్‌ను ప్రభుత్వం పూర్తిగా రద్దు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది.. పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో దేశీయంగా ఇంధన సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా భారత ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇంధన భద్రతను పెంచడంతో పాటు, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు వినియోగదారులను ఎల్‌పీజీ (సిలిండర్) నుండి పీఎన్‌జీ (పైపుడ్ నేచురల్ గ్యాస్) వైపు మళ్లించేలా ప్రభుత్వం ప్రోత్సాహకాలను ప్రకటించింది. ఈ అంశంపై పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాతా శర్మ కీలక విషయాలు వెల్లడించారు.

ఇంధన భద్రతపై కేంద్రం నజర్: ఎల్‌పీజీ నుండి పీఎన్‌జీ వైపు భారీ మార్పు

1. పీఎన్‌జీ వినియోగదారులకు బంపర్ ఆఫర్లు

దేశవ్యాప్తంగా పీఎన్‌జీ వాడకాన్ని పెంచేందుకు గ్యాస్ కంపెనీలు ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తున్నాయి. కొత్తగా పీఎన్‌జీ కనెక్షన్ తీసుకునే వారికి రూ. 500 విలువైన గ్యాస్ ఉచితంగా లభిస్తుంది. కనెక్షన్ కోసం చెల్లించాల్సిన సెక్యూరిటీ డిపాజిట్‌ను ప్రభుత్వం పూర్తిగా రద్దు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది.

2. మూడు నెలల గడువుతో తప్పనిసరి మార్పు:

పీఎన్‌జీ సౌకర్యం అందుబాటులో ఉన్న ప్రాంతాల్లోని ఎల్‌పీజీ వినియోగదారులకు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా సమాచారం అందిస్తారు. అటువంటి వినియోగదారులు పీఎన్‌జీకి మారడానికి 3 నెలల సమయం ఇస్తారు. "ఎల్‌పీజీ కంటే పీఎన్‌జీ దిగుమతులపై మనకు ఆధారపడటం తక్కువ. అందుకే ఈ మార్పు ఎంతో తార్కికమైనది అని సుజాతా శర్మ వివరించారు.

3. వేగవంతమైన విస్తరణ:

గత 25 రోజుల్లోనే సుమారు 2.5 లక్షల కొత్త పీఎన్‌జీ కనెక్షన్లు ఇచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఢిల్లీ వంటి నగరాల్లో పనులను వేగవంతం చేసేందుకు 24 గంటల పాటు పైప్‌లైన్ పనులు చేసుకోవడానికి అనుమతి ఇచ్చారు. అలాగే రోడ్డు పునరుద్ధరణ ఛార్జీలను కూడా రద్దు చేశారు.

4. ఎల్‌పీజీ కొరత లేదు.. పుకార్లను నమ్మవద్దు:

ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎల్‌పీజీ గ్యాస్‌పై పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఎందుకంటే దేశంలో ఎల్‌పీజీకొరత ఉందని వైరల్ అవుతున్నాయి. దీనిపై కేంద్రం ఇప్పటికే స్పందించింది. దేశంలో ఎల్‌పీజీ కొరత ఉందనే వార్తలను ప్రభుత్వం ఖండించింది. ఎల్‌పీజీ గ్యాస్ కొరత లేదని, సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మవద్దని కేంద్రం స్పష్టం చేస్తోంది. దేశంలో తగినంత ఎల్‌పీజీ ఉందని తెలిపింది. దేశవ్యాప్తంగా గ్యాస్ సరఫరా స్థిరంగా ఉందని, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టేందుకు నిన్న ఒక్కరోజే దేశవ్యాప్తంగా 2,700 దాడులు నిర్వహించి, 2,000 సిలిండర్లను సీజ్ చేసినట్లు కేంద్రం తెలిపింది. ప్రస్తుతం 92% మంది వినియోగదారులు ఆన్‌లైన్ ద్వారానే రీఫిల్ బుకింగ్స్ చేసుకుంటున్నారు.

5. అంతర్జాతీయ పరిస్థితులు -- దౌత్యపరమైన అడుగులు:

పశ్చిమ ఆసియాలో మారుతున్న పరిస్థితులపై ప్రభుత్వం నిరంతరం నిఘా ఉంచింది. మార్చి 24న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మాట్లాడగా, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఇరాన్ రాయబారితో భేటీ అయ్యి ప్రాంతీయ పరిస్థితులపై చర్చించారు. ప్రభుత్వం ఒకవైపు అంతర్జాతీయంగా దౌత్య నీతిని ప్రదర్శిస్తూనే, మరోవైపు స్వదేశంలో ఇంధన ధరలు పెరగకుండా, సరఫరా ఆగకుండా పీఎన్‌జీ వంటి ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించింది.

# మీకు ఎకరం భూమి ఉందా? వేసవిలో ఇలా చేయండి.. భారీ ఆదాయం పొందొచ్చు!







నీటి సౌకర్యం ఉన్న రైతులు వేసవిలో లాభాలు ఆర్జించవచ్చు. అధిక ఉష్ణోగ్రతలకు తట్టుకునే, తక్కువ కాలంలో దిగుబడినిచ్చే కర్బూజ, పుచ్చకాయ, కూరగాయలు, ఆకుకూరలు వంటి పంటలు ఉత్తమం. డ్రిప్ ఇరిగేషన్ వంటి పద్ధతులు నీటి ని ఆదా చేస్తాయి, దిగుబడిని పెంచుతాయి.

వేసవి కాలంలో నీటి సౌకర్యం ఉన్న ఎకరం పొలాన్ని సమర్థంగా వినియోగిస్తే రైతులు మంచి ఆదాయం పొందవచ్చు. అధిక ఉష్ణోగ్రతలు ఉన్నప్పటికీ, తక్కువ కాలంలో దిగుబడి ఇచ్చే, మార్కెట్లో మంచి ధరలు కలిగిన పంటలను ఎంపిక చేయడం ద్వారా లాభాలు పెంచుకోవచ్చు.

**1 / 5**

వేసవిలో కర్బూజ (మస్క్ మెలన్), పుచ్చకాయ, దోసకాయ, బీరకాయ వంటి కూరగాయలు మంచి ఎంపిక. ఇవి తక్కువ వ్యవధిలో పండుతాయి, మార్కెట్లో డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా పుచ్చకాయ, కర్బూజ పండ్లకు వేసవిలో ధరలు పెరుగుతాయి.

**2 / 5**

వేరుశెనగ, సూర్యకాంతి, మక్కజొన్న వంటి పంటలు కూడా వేసవిలో సాగు చేయవచ్చు. ఇవి తక్కువ నీటితో సాగవుతాయి, ప్రాసెసింగ్ పరిశ్రమల్లో మంచి డిమాండ్ ఉంటుంది.

**3 / 5**

పాలకూర, తోటకూర, కొత్తిమీర వంటి ఆకుకూరలు 20--30 రోజుల్లోనే దిగుబడి ఇస్తాయి. చిన్న స్థాయిలో అయినా, నిరంతర ఆదాయం కోసం ఇవి ఉపయోగపడతాయి.

**4 / 5**

నీటి సౌకర్యం ఉన్న రైతులు డ్రిప్ ఇరిగేషన్ వంటి పద్ధతులను ఉపయోగిస్తే నీటి వినియోగాన్ని తగ్గించి దిగుబడిని పెంచుకోవచ్చు. మార్కెట్ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి పంటలను ఎంపిక చేస్తే, ఒక ఎకరం పొలం నుంచే వేసవిలో స్థిరమైన, మంచి ఆదాయం పొందడం సాధ్యమవుతుంది.

# రిషబ్‌శెట్టి సంచలన నిర్ణయం



హోంబలే ఫిల్మ్స్ సహా పలువురి సోషల్ మీడియా అన్‌ఫాలో దక్షిణాది సినీ పరిశ్రమలో సోషల్ మీడియా ప్రభావం ఎలా ఉంటుందో మరోసారి రుజువైంది. రిషబ్ శెట్టి చేసిన పని ఇప్పుడు టాలీవుడ్, సాండల్‌వుడ్ ఇండస్ట్రీల్లో హాట్ టాపిక్‌గా మారింది. తనకు బ్రేక్ ఇచ్చిన నిర్మాణ సంస్థతో పాటు అత్యంత సన్నిహితులను కూడా సోషల్ మీడియాలో అన్‌ఫాలో చేయడం సంచలనంగా మారింది. ప్రత్యేకంగా 'కేజీఎఫ్', 'సలార్', 'కాంతార' వంటి భారీ చిత్రాలను నిర్మించిన హోంబలే ఫిల్మ్స్ అధికారిక ఖాతాను రిషబ్ శెట్టి అన్‌ఫాలో చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే ఆ సంస్థ అధినేత విజయ్ కిరగందూర్ వ్యక్తిగత ఖాతాను మాత్రం ఇంకా ఫాలో అవుతుండటం గమనార్హం. దీంతో సమస్య సంస్థతోనా? లేక నిర్వహణతోనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఇది మాత్రమే కాదు, కన్నడ ఇండస్ట్రీలో తనకు అత్యంత సన్నిహితుడైన రాజ్ బి. శెట్టిను కూడా రిషబ్ అన్‌ఫాలో చేయడం మరింత చర్చనీయాంశమైంది. వీరిద్దరూ కలిసి ఎదిగిన స్నేహితులు కావడంతో ఈ పరిణామం ఇండస్ట్రీ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. అదేవిధంగా 'కాంతార' చిత్రంలో నటించిన రుక్మిణి వసంత్‌ను కూడా అన్‌ఫాలో చేయడం ఊహాగానాలకు తావిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో నెటిజన్లు వివిధ కోణాల్లో చర్చిస్తున్నారు. ఇది నిజంగానే వ్యక్తిగత విభేదాల ఫలితమా? లేక కొత్త సినిమా ప్రమోషన్ కోసం వేసిన స్ట్రాటజీనా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే, రిషబ్ శెట్టి కెరీర్ ప్రస్తుతం పీక్స్‌లో ఉంది.

# పెళ్లి తర్వాత కూడా తగ్గని జోరు...

## పాన్ ఇండియా రాణిగా రష్మిక హవా!



। నేషనల్ క్రష్ రష్మిక మంధాన ప్రస్తుతం తన కెరీర్‌లో అగ్రస్థానంలో కొనసాగుతోంది. వ్యక్తిగత జీవితంపై ఎన్ని ఊహాగానాలు వచ్చినా, సినిమాల విషయంలో మాత్రం ఆమె ఎక్కడా తగ్గే ప్రసక్తే లేదని తన వరుస ప్రాజెక్టులతో క్లారిటీ ఇస్తుంది. సాధారణంగా హీరోయిన్లు పెళ్లి తర్వాత కెరీర్ వేగం తగ్గించుకుంటారు. కానీ రష్మిక మాత్రం అందుకు పూర్తి భిన్నంగా ముందుకు దూసుకెళ్తోంది. ప్రస్తుతం రష్మిక చేతిలో ఉన్న ప్రాజెక్టులు చూస్తే, రాబోయే రెండేళ్లు బాక్సాఫీస్ వద్ద ఆమె ఆధిపత్యం కొనసాగడం ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యంగా పాన్ ఇండియా స్థాయిలో ఆమె క్రేజ్ గణనీయంగా పెరిగింది. ఇప్పటికే పుష్ప3లో శ్రీవల్లి పాత్రతో మళ్లీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. సుకుమార్ దర్శకత్వంలో, అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమా మీద భారీ అంచనాలు నెలకొన్నాయి.

అంతేకాదు, అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్‌లో రూపొందనున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో కూడా రష్మిక పేరు వినిపిస్తోంది. ఈ ప్రాజెక్ట్ కన్ఫర్మ్ అయితే ఐకాన్ స్టార్‌తో ఆమెకు హ్యాట్రిక్ మూవీ అవుతుంది. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లో కూడా రష్మిక జోరు తగ్గడం లేదు.

యానిమల్ సినిమాతో సంచలన విజయాన్ని అందుకున్న ఆమె, దాని సీక్వెల్ యానిమల్ పార్క్‌లో మరోసారి గీతాంజలి పాత్రలో కనిపించనుంది. ఇందులో రణ్‌బీర్ కపూర్‌తో కలిసి ఆమె నటనపై అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇక 'కాక్టెయిల్ 2' వంటి ప్రాజెక్టులతో హిందీ ప్రేక్షకులను మరోసారి అలరించేందుకు సిద్ధమవుతోంది.

గ్లామర్ పాత్రలకు మాత్రమే పరిమితం కాకుండా, రష్మిక ఇప్పుడు విభిన్న కథలతో ముందుకు వస్తోంది. 'మైసా', 'రణబాలి' వంటి చిత్రాల్లో కొత్త తరహా పాత్రలతో తన నటనలోని మరో కోణాన్ని చూపించనుంది. ప్రత్యేకంగా 'రణబాలి'లో విజయ్ దేవరకొండతో కలిసి నటించబోతుండటం అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈ జోడీ మళ్లీ తెరపై కనిపించబోతుండటంతో ఈ ప్రాజెక్ట్‌కు ప్రత్యేక క్రేజ్ ఏర్పడింది. పెళ్లి తర్వాత కెరీర్ స్లో అవుతుందని అనుకునే ట్రెండ్‌ను రష్మిక పూర్తిగా మార్చేస్తోంది. భారీ సినిమాలు, పాన్ ఇండియా ప్రాజెక్టులు, విభిన్న పాత్రలు కలిసి ఆమెను ఇండియన్ సినిమా టాప్ హీరోయిన్‌గా నిలబెడుతున్నాయి. ఏది ఏమైన , స్టార్‌డమ్ తగ్గకుండా, మరింత ఎత్తుకు తీసుకెళ్లే దిశగా రష్మిక ముందుకు సాగుతోంది.సినిమాలతో ఆమె పేరు మరింత మోగడం ఖాయంగా కనిపిస్తోంది

# అక్షయ్‌ఖన్నాకు ప్రశాంత్ గ్రీటింగ్స్

మహాకాళిపై త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని ప్రకటన



బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా కేవలం తన నటనతోనే మాట్లాడతారని, ఆయనతో కలిసి పనిచేయడం తనకు దక్కిన గౌరవమని ప్రశాంత్ వర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ప్రశాంత్ వర్మ ప్రత్యేక పోస్ట్‌ను పంచుకున్నాడు. నిజమైన టాలెంట్‌కు అరుపులు అవసరం లేదని నిరూపించే నటుడు అక్షయ్ ఖన్నా. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్, పెర్ఫార్మెన్స్ ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన క్లాస్‌ను చాటుతాయని ప్రశాంత్ వర్మ కొనియాడారు. అలాగే ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న 'మహాకాళి', 'అధీర', మరియు 'జై హనుమాన్' చిత్రాల గురించి త్వరలోనే మరిన్ని అప్‌డేట్స్ ఇస్తామని హింట్ ఇచ్చాడు. అక్షయ్ ఖన్నా ప్రస్తుతం ప్రశాంత్ వర్మ నిర్మిస్తున్న 'మహాకాళి' చిత్రంలో అసుర గురువు 'శు క్రాచార్యుడి' పాత్రలో నటిస్తున్నారు. ఇది ఆయనకు తెలుగులో తొలి చిత్రం కావడం విశేషం. ప్రస్తుతం అక్షయ్ ఖన్నాకు సంబంధించిన షూటింగ్ పార్ట్ పూర్తయిందని, అవుట్‌పుట్ చాలా అద్భుతంగా వచ్చిందని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రశాంత్ వర్మ క్రియేట్‌చేస్తున్న ఈ మైథలాజికల్ యూనివర్స్ కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

# చెల్లి నిర్మాత...అన్న హీరోగా బరిలోకి

## వరుణ్‌తేజ్ కొత్త సినిమాకు పవన్ క్లాప్



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా, ఆయన సోదరి నిహారిక కొణిదెల నిర్మాణంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'బరి' శనివారం ఘనంగా ప్రారంభమైంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ పతాకంపై రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌కు యువ దర్శకుడు యదువంశీ దర్శకత్వం వహిస్తున్నారు. అట్టహాసంగా పూజా కార్యక్రమాలు నిర్వహించగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై చిత్ర యూనిట్‌ను ఆశీర్వదించారు. ముహూర్తపు సన్నివేశానికి పవన్ కళ్యాణ్ స్వయంగా క్లాప్ కొట్టడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వరుణ్ తేజ్ భావోద్వేగానికి లోనవుతూ, తన బిజీ షెడ్యూల్ మధ్య కూడా పవన్ కళ్యాణ్ హాజరై ఆశీర్వదించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. మెగా ఫ్యామిలీ మొత్తం ఒకే వేదికపై కనిపించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. స్పోర్ట్స్ డ్రామాలు, వాస్తవిక కథలు అంటే మలయాళ సినిమాల వైపు చూస్తారనే అభిప్రాయం ఉందని, తెలుగు చిత్ర పరిశ్రమలో కూడా గొప్ప కంటెంట్ ఉందని, మన సంస్కృతి, మన విలువలను ప్రతిబింబించేలా సినిమాలు తెరకెక్కించగల సామర్థ్యం తమకుందని దర్శకుడు యదువంశీ స్పష్టం చేశారు. గతంలో కొత్త కాన్సెప్ట్‌లతో తెలుగు సినిమాలు సక్సెస్ సాధించిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తుచేస్తూ, 'బరి'తో ప్రేక్షకులను కొత్త అనుభూతి కలిగించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో గుర్తింపు పొందిన యదు వంశీ, మొదటి సినిమాతోనే మంచి పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు వరుణ్ తేజ్‌తో కలిసి రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా 'బరి'ని రూపొందిస్తున్నారు.

ఈ సినిమాలో వరుణ్ తేజ్ వాలీబాల్ ప్లేయర్ పాత్రలో కనిపించనుండటం విశేషం. సంక్రాంతి 2027 కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# కొత్త సినిమా కోసం మారుతి కసరత్తు



రాజా సాబ్ సినిమాతో ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయిన దర్శకుడు మారుతి సైలెంట్ అయ్యారు. ఈ నేపథ్యంలో కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న మారుతి తాజాగా తన తదుపరి ప్రాజెక్ట్‌పై అప్డేట్ ఇచ్చాడు. తన కొత్త సినిమా స్క్రిప్ట్ ప్రస్తుతం చివరి దశలో ఉందని, ఈ ప్రాజెక్ట్‌కు శ్రీరాముడి ఆశీస్సులు ఉన్నాయని ఆయన పేర్కొన్నాడు.ఇదిలా ఉండగా, మారుతి తదుపరి సినిమాకు 'హ్యాపీ పొంగల్' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా, తనకు సొంతమైన కామెడీ శైలిలో తెరకెక్కించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలో మెగా హీరో వైష్ణవ్ తేజ్ హీరోగా నటించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు అధికారిక ప్రకటన రానప్పటికీ, ఈ కాంబినేషన్‌పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. 'రాజాసాబ్' ఫలితం తర్వాత మారుతి మరింత జాగ్రత్తగా స్క్రిప్ట్‌పై పని చేస్తున్నట్లు కనిపిస్తోంది. తన తదుపరి సినిమాతో మళ్లీ హిట్ ట్రాక్‌లోకి రావాలని ఈ దర్శకుడు భావిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌పై పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# దురంధర్-2 ఓ చెత్త సినిమా

## అక్కసు వెళ్లగక్కిన ఓవైసీ



ధురంధర్ 2' సినిమాపై హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ 'తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తున్నప్పటికీ, ఒవైసీ మాత్రం దీనిని ఒక చెత్త సినిమాగా అభివర్ణించారు.ఒక మీడియా సదస్సులో ఒవైసీ మాట్లాడుతూ.. 'ధురంధర్ 2' వంటి మూడు గంటల పనికిరాని సినిమాలను చూసే సమయం తనకు లేదని అన్నారు. ఈ చిత్రం పూర్తిగా హింసను ప్రేరేపించేలా ఉందంటూ ఆయన మండిపడ్డారు. అసలు అది ఒక సినిమానా? అందులో మూడు గంటల పాటు కేవలం బూతులు, హింస తప్ప మరేమీ లేదు' అని ఆయన కొట్టిపారేశారు. ఈ సినిమాలో ముస్లింలను చిత్రీకరించిన విధానంపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఈ సినిమాకు బ్రహ్మరథం పడుతున్నారని గుర్తు చేయగా.. ఆయన తనదైన శైలిలో హైదరాబాదీ యాసలో స్పందిస్తూ, ఇలాంటి విషయాలను తాను పట్టించుకోనని తేల్చి చెప్పారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com